జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం | 20 | జనవరి | 2025 ◆ పేజీలు : 12



## నగల విక్రయాలలో పారదర్శకత..
# లలిత జ్యువెలర్స్ కే సొంతం

**–చైర్మన్ అండ్ ఎమ్ డి డాక్టర్ కిరణ్ కుమార్**

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తో కలిసి నూతన షోరూం ప్రారంభం**



*మిర్యాలగూడ, జనవరి 19, (ప్రజాజ్యోతి ):*
నగల విక్రయాలలో పారదర్శకత,నాణ్యత లలిత జ్యువెలరీ సొంతమని లలిత జ్యువెలరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో తమ 58వ షో రూమ్ ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే

మిగతా 2 లో...

## పారదర్శకతకు...
# పాతర...



9 లో..

- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధికారుల నిర్వాకం
- పోస్టుల నియామకంలో పైరవులకే పట్టం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు
- ఒక్కరికే మార్కులు ఎక్కువ రావడం పై అభ్యంతరం
- పేపర్ లీకేజీ జరిగిందంటూ ఆరోపణలు
- కలెక్టర్, డిఎంఈ కి ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడి
- పారదర్శకంగా నియామకం చేపట్టాలని డిమాండ్
- సమాచార హక్కు చట్టాన్ని ధిక్కరిస్తున్న అధికారులు
- సామాజిక కార్యకర్తల ఆగ్రహం

నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిబంధనలకు నీళ్లకొదిలేసిందనే విమర్శలు మిన్నంటుతున్నాయి. అభ్యర్థుల నియామకాల్లో అర్హత ఉన్నవారిని కాకుండా తమకు నచ్చినవారికి, మెప్పించిన వారికి ఉద్యోగాలు కల్పించడం ఈ విమర్శలకు బలం చేకూర్చుతోంది. జిల్లా స్థాయి ఉద్యోగ నియామకాల్లో పైరవీలకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పారదర్శకతకు పాతరేసిన వైనం వెలుగులోకొచ్చింది. ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం ప్రకారం వివరణ కోరినప్పటికీ తమకు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూసే నిరుద్యోగులు తమ ఆవేదనను మీడియాకు వెల్లడించారు.

◆ నల్లగొండ, ప్రజాజ్యోతి



## రాష్ట్రంలోనే ఆదర్శకాలనిగా హౌసింగ్ కాలనీని తీర్చిదిద్దుతా...

**-73 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-14 కోట్ల రూపాయలతో ఐటిఐ బిల్డింగ్ శంకుస్థాపన**

**నియోజకవర్గంలోని గ్రామాలకు రోడ్లు, సాగునీరు, త్రాగునీరు అందించడమే నా ధ్యేయం**

**-హౌసింగ్ కాలనీకి అన్ని మౌలిక సదుపాయాలు కల్పన**

**-త్వరలో లబ్ధిదారుల ఎంపిక**

**-రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

*హుజూర్ నగర్, జనవరి 19 (ప్రజా జ్యోతి ):*
రాష్ట్రంలోనే ఆదర్శకాలనిగా హుజూర్ నగర్ హౌసింగ్ కాలనినీ తీర్చిదిద్దుతా నని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ హౌసింగ్ కాలనీ ప్రక్కనగల స్థలంలో 14 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఐటిఐ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అనంతరం హౌసింగ్ కాలనీ పనులను పరిశీలించి అన్ని బ్లాకులను పనులు పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని హౌసింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. కాలనీ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అక్కడినుండి

మిగతా 2 లో...

**కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...**

# మునుగోడులో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్యం అందిస్తాం

వైద్య శిబిరం ప్రారంభించిన కోమటిరెడ్డి లక్ష్మి రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



2 లో...



2 లో..

## 50 ఎకరాల మాన్యం వున్నా....
# అమ్మవారికి ధూప,దీప, నైవేద్యాలు కరువు

**పట్టా దేవుడిదే... భూములు, పంట పరులపాలు ..!**

**- వీర్లపాలెం శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవాలయ 48ఎకరాల మాన్యం భూముల పై పరుల అజమాయిషీ**

**- ఎవరికి వారు పంటలు... ఇష్టారాజ్యం గా కౌలు లకు ఇస్తూ జేబులు నింపుకుంటున్న వైనం**

**- చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ అధికారులు**

రాజుల సొమ్ము రాళ్ళ పాలు.... దేవుడి సొమ్ము పరుల పాలు అన్నట్టుగా వుంది అక్కడ వ్యవహారం... కోరిన కోరికలు నెరవేర్చే తల్లికి దూపదీప నైవేద్యాల కోసం కేటాయించిన మాన్యం భూములు 48 ఎకరాలు ఉన్నప్పటికీ.... ధూప దీప నైవేద్యాలు సకాలంలో అందక, అభివృద్ధి కి నోచుకోక ఆ గుడి వెలవెల పోతుంది... భూములను కంటికి రెప్పలా కాపాడాల్సిన వంశపారంపర్య అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో...మాన్యం భూములు మంది పాలు అవుతున్నాయి... ఎవరికి వారు ఇష్టరాజ్యంగా దున్నుకొని పంటలేసుకోవటమే కాకుండా.... అవి తమ సొత్తు అన్నట్టు మరొకరికి కౌలుకు ఇస్తూ... దర్జాగా జేబులు నింపుకుంటున్న వైనం... దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో నెలకొంది.

◆ మిర్యాలగూడ, ప్రజాజ్యోతి

# 50ఎకరాల మాన్యం వున్నా....

# అమ్మవారికి దూప,దీప, నైవేద్యాలు కరువు

*మిర్యాలగూడ, జనవరి 19,( ప్రజాజ్యోతి ):*

రాజుల సొమ్ము రాళ్ళ పాలు.... దేవుడి సొమ్ము పరుల పాలు అన్నట్టుగా వుంది అక్కడ వ్యవహారం... కోరిన కోరికలు నెరవేర్చే తల్లికి దూపదీప నైవేద్యాల కోసం కేటాయించిన మాన్యం భూములు 48ఎకరాలు ఉన్నప్పటికీ.... ధూప దీప నైవేద్యాలు సకాలంలో అందక, అభివృద్ధి కి నోచుకోక ఆ గుడి వెలవెల పోతుంది... భూములను కంటికి రెప్పలా కాపాడాల్సిన వంశపారంపర్య అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో...మాన్యం భూములు మంది పాలు అవుతున్నాయి... ఎవరికి వారు ఇష్టరాజ్యంగా దున్నుకొని పంటలేసుకోవటమే కాకుండా....అవి తమ సొత్తు అన్నట్టు మరొకరికి కౌలుకు ఇస్తూ... దర్జాగా జేబులు నింపుకుంటున్నవైనం... దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో నెలకొంది. గ్రామ పొలిమేరలోవున్న శ్రీ రాజరాజేశ్వరి దేవాలయానికి పురాతన చరిత్ర ఉంది. ఈ దేవాలయ అభివృద్ధి, ధూప దీప నైవేద్యాల కోసం అప్పటి పాలకులు 48 ఎకరాల మాన్యం భూములను కేటాయించారు. వాటి పరిరక్షణ ఆలయ పూజారులకు అప్పగిస్తూ, తరతరాలు ఆ వంశీయులే పూజారులుగా,మాన్యం భూములకు రక్షకులుగా ఉండాలని శాసనం చేశారు. సర్వేనెంబర్ 172 2.14 ఎకరాలు, సర్వే నెంబర్ 175 లో 14ఎకరాలు, సర్వేనెంబర్ 177 లో 13ఎకరాలు, సర్వే నెంబర్ 271/1/4లో 6.19 ఎకరాలు, సర్వే నెంబర్ 274 /2/5 లో 3.20ఎకరాలు, సర్వేనెంబర్ 264 /4లో 8.31 ఎకరాలు మొత్తంగా 48 ఎకరాలు కేటాయింపు జరిగినట్లు సమాచారం. అనంతరం ఈ దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి వెళ్లినట్లు సమాచారం.కాగా గత మూడు దశాబ్దాలుగా కౌలు పేరిట గ్రామానికి చెందిన కొందరు వాటిని సాగు చేస్తూ వచ్చారు. తర్వాతి కాలంలో నాయకుల అండదండతో పూజారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని,అతన్ని పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా మరొకరికి కౌలుకు ఇస్తూ దర్జాగా కౌలుసొత్తును తమ జేబులో నింపుకుంటున్నారని

గ్రామంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కౌలుకు తీసుకున్న వారు పంట పండించుకుంటూ వచ్చిన లాభాలను వారు దండుకుంటున్నట్లు సమాచారం. కౌలు తీసుకున్న వారు ఆ భూములు తమ సొంతం అన్నట్లుగా గ్రామం విడిచి పట్టణాలకు వలస వెళ్లినప్పటికీ మరొకరికి కౌలుకిస్తూ ఆ భూములపై వారే అజమాయిషీ చేస్తూ డబ్బులు దండుకుంటున్నట్లుగా గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు ఆ భూములను ఇతరులకు అప్పుల కింద చూపెట్టడం, మరికొందరు వక్రమార్గంలో హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటు రెవెన్యూ కానీ అటు దేవాదాయశాఖ అధికారులు కానీ ఆ వైపు కన్నెత్తి చూడకపోవటంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాగే వదిలేస్తే మాన్యం భూములు పరుల పాలవుతాయని, ఇప్పటికే ఈ అక్రమ తంతుపై కొందరు గ్రామస్తులు సమాచార హక్కు చట్టం ద్వారా దేవాదాయ ధర్మాదాయ శాఖ, జిల్లా కలెక్టర్కు దరఖాస్తులు సమర్పించారు.కొందరు నాయకుల అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతున్నట్లుగా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దేవుడి మాన్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నగల విక్రయాలలో పారదర్శకత.. లలిత జ్యువెలర్స్ కే సొంతం



(మొదటి పేజీ తరువాయి...)

బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన నగల విక్రయాలకు లలిత జ్యువెలరీని కేరాఫ్ గా మార్చామని అన్నారు. ఉచితాలు డిస్కౌంట్ ల పేరుతో కస్టమర్లను కన్ఫ్యూజ్ చేయకుండా అతి తక్కువ తరుగుతో మార్కెట్ ధరలకు అనుగుణంగా నగలను విక్రయిస్తూ కస్టమర్ల అభిమానం చురగున్నామనితెలిపారు. తాము అనుసరిస్తున్న పారదర్శకత విధానం నగల విక్రయ రంగంలో తమను నెంబర్ వన్ స్థాయిలో నిలబెట్టిందని అన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా బంగారు నగలపై తరుగులో 2శాతం,వజ్రాభరణాలపై క్యారెట్ కు ఆరువేల రూపాయలు తగ్గింపుఅందిస్తున్నామన్నారు.సరికొత్తగా ఫ్రీ అండ్ ఫ్లెక్సీ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.నెల నెల డబ్బులు జమ చేసే వెసులుబాటు కస్టమర్లకు కల్పిస్తున్నామన్నారు.నగదు రూపంలో కానీ, నగల రూపంలో కానీ ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. ఫ్రీ బుకింగ్ స్కీమును అమలు చేస్తున్నామని, ఒకసారి నగదు చెల్లించి 11 నెలల తర్వాత ఒక్క శాతం కూడా తరుగు లేకుండా నగలను కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు. తనకు గుర్తింపు తెచ్చిన 'డబ్బులు ఎవరికి ఊరికే రావు అంటూ' డైలాగుతో కస్టమర్లను ఉల్లాసపరిచారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నాణ్యమైన, నమ్మకమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు.బంగారు నగలు కోసం నగరాలకు వెళ్లకుండా మిర్యాలగూడలో ఏర్పాటు చేసి కస్టమర్లకు అందుబాటులోకి తేవడం శుభ సూచకమన్నారు. సి ఎస్ ఆర్ నిధులను స్థానికంగా అభివృద్ధి కోసం అందజేస్తామని సంస్థ ప్రకటించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, ఇలియాజ్, క్రికెటర్ జానీ, ఎం ఏ సలీం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు లో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 19, (ప్రజాజ్యోతి ):*

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లోరిన్ నీటి వలన మునుగోడు నియోజకవర్గం లో అనేకమంది ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వృద్ధులు మరింత ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని వారందరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు, మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలలో ప్రతి నెల ఒక మండలము చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 9 నెలల పాటు చికిత్సలు చేయిస్తామన్నారు. మొదటిరోజు మునుగోడులో 1000 నుంచి 1200 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, అన్ని మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ఆదర్శకాలనిగా హౌసింగ్ కాలనీని తీర్చిదిద్దుతా..

(మొదటి పేజీ తరువాయి...)



లింగగిరి గ్రామంలో లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే అమరవరం గ్రామంలో అమరవరం నుండి అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 23 కోట్లతో జరిగే పనులకు శంకుస్థాపన చేశారు. మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెరువు నుండి చౌటపల్లి వరకు 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనె ఆదర్శ కాలనీగా హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ని తీర్చిదిద్దుతానని, కాలనీకి అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కాలనీ 10 సంవత్సరాలుగా నా తపస్సని త్వరలో అన్ని పనులు పూర్తిచేస్తానని మంత్రి తెలిపారు. జాన్ పాడు, పాలకీడు మండలాలలో 5,560 ఎకరాలకు సాగునీరు అందించడం కొరకై 120 కోట్లతో జరుగుతున్న లిఫ్టు పనులను పరిశీలించడమైనదని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలోని చదువుకున్న యువత కొరకు 40 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ పనులు మొదలు పెట్టామని, ఇప్పుడు 14 కోట్లతో బేసిక్ ఐటిఐ బిల్డింగ్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, దీనివలన ఎంతోమంది యువత ఉద్యోగాలు పొందగలుగుతారని మంత్రి అన్నారు. విద్యా, వైద్యం, విద్యుత్తు, అన్ని విషయాలలో ముందుకు పోతున్నామని, హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒకటవ స్థానంలో నిలుపుతానని మంత్రి తెలిపారు. లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 13 కిలోమీటర్ల రోడ్డు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ రోడ్డు వలన లింగగిరి, సర్వారం, గానుగబండ, గార కుంట తండా మిగిలిన చిన్న చిన్న తండాలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా సింగిల్ రోడ్డు ఉండకూడదు, అన్ని డబల్ రోడ్లుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలకు క్షేత్ర స్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని, లబ్ధిదారుల పేర్లను జాబితాను జనవరి 21 నుంచి 24 తారీకు వరకు జరిగే గ్రామసభలలో ప్రదర్శిస్తారని జాబితాలో తమ పేర్లు లేనియెడల ఆందోళన చెందన అవసరం లేదని గ్రామ సభలో దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామన్నారు. గ్రామ సభల్లో , ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామ సభలలో మీ అభిప్రాయాలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భూమిలేని కూలీలు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పనికి వెళ్లినవారె అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, మండల అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఉంటే ప్రజలు వారిని అడిగి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 26 నుండి 4 పథకాలు అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇల్లు లేని వారు గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకోవచ్చు అని తెలిపారు. గ్రామ సభలలో ప్రజాభిప్రాయాలు పరిగణములోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి సీతారామయ్య, డీఈ, ఏఈ, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలగిరి పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి జనవరి 19 ( ప్రజా జ్యోతి )*

ఆదివారం తిరుమలగిరి మార్కెట్ యార్డ్ పరిధిలో పట్టణపద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా చింతకింది.మురళీ ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా ఏలే.అంజయ్య,ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం.అభిలాష్,సహాయ కార్యదర్శిగా రచ్చ.శ్రీనివాస్, కోశాధికారిగా గజ్జెల. ఉపేందర్ మరియు కార్యవర్గసభ్యులుగా రాపోలు.సోమనారాయణ, అక్కల. రమేష్, తుమ్మ. విజయ్,, మిర్యాల. యాదగిరి, మెతుకు. సాయి, చింతకింది. వీరాస్వామి. ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, తుమ్మ భిక్షం, మహేశ్వరం. వెంకటేశ్వర్లు, వైట్ల మురళీ, కోమటి భిక్షపతి, తుమ్మ. రాజు మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ జలాలతో రుద్రమ చెరువును నింపి రైతులను ఆదుకోవాలి

★ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



*తుంగతుర్తి, జనవరి 19, (ప్రజాజ్యోతి):*

ఎస్సారెస్పీ జలాలతో మండలంలోని అన్ని చెరువులతోపాటు రుద్రమ చెరువును నింపి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. ఆదివారం మండల పరిధిలోని రుద్రమ చెరువు వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..తుంగతుర్తి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న రుద్రమ చెరువు నాడు కెసిఆర్ పాలనలో నిండుగా జలసవ్వడి తో దాదాపు వేలాది ఎకరాల్లో పంటలు పండేవని,నేడు కాంగ్రెస్ పాలనలో నీళ్లు లేక ఎడారి లాగా మారి వెల వెల బోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిన చెరువును చూసిన ఆయకట్టు రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో చెరువులు నీరు లేక తిరోగమనంలోకి వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు బంధు జమ చేయాలని, రెండు లక్షల పంటలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, వీరు నాయక్, గోపి నాయక్, జానీ, మీరా సాబ్, బడే సాబ్ తో పాటు కాశీ తండా, జొన్నలగడ్డ తండా కు చెందిన రైతులు రైతులు పాల్గొన్నారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శిపోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

*భువనగిరి, జనవరి 19*



సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి పీసీసీ ప్రధాన కార్యదర్శి భువనగిరి పట్టణ మున్సిపాలిటీ,ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా అనారోగ్యం తో మృతి చెందడం తో వారి భౌతికా యానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించి మనోధైర్యం,కల్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి వెంట,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇల్యాస్ మొహమ్మద్, కుంభం కీర్తి రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్,పీసీసీ డెలిగేట్ తంగెళ్ల పల్లి రవికుమార్ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా భూ సర్వే ను పరిశీలించిన ఎమ్మార్వో

*తుంగతుర్తి, జనవరి 19, (ప్రజాజ్యోతి):*



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై మండలంలో వ్యవసాయ అధికారులు చేపడుతున్న రైతు భరోసా భూ సర్వే కార్యక్రమాన్ని తహసిల్దార్ పి. దయానంద్ ఆదివారం మండల పరిధిలోని గొట్టిపర్తి, వెంపటి గ్రామాలలో చేస్తున్న భూ సర్వేలో ఏడిఏ బాలకృష్ణ తో కలిసి పాల్గొని మాట్లాడారు. వ్యవసాయానికి అనుకూలమైన, భూములు వ్యవసాయానికి అనుకూలం కాని భూములను పకడ్బందీగా సర్వే చేయాలని వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గతంలో వ్యవసాయం చేసి ప్రస్తుతం వెంచర్లు ఇతర కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తున్న భూములను గుర్తించాలని తెలిపారు. త్వరితగతిన రైతు భరోసా సర్వే పూర్తి చేసి పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కంట్లమయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఏఈఓ మహిత, సీనియర్ అసిస్టెంట్ కర్ణాకర్ పాల్గొన్నారు.

# ఈ బి ఆర్ నర్సింగ్ హోం మరియు ఖదీం జామియా ఇస్లామీయ అరేబియా పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ





*భువనగిరి, జనవరి 19(ప్రజాజ్యోతి)*

ఆదివారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పురాలో గల ఖాదీం జామియా ఇస్లామీయా అరబియా పాఠశాలలో ఈ బి ఆర్ నర్సింగ్ హోమ్ మరియు స్కూల్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరీ ముఖ్య అతిథి గా పాల్గొని వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పరిపూర్ణ ఆరోగ్యంతో సమ సమాజ నిర్మాణం,సాధ్యమవుతుందని వారు అన్నారు.స్కూల్ కమిటీ అందరికీ విద్యతోపాటు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు అన్నారు.సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి ఇలాంటి,ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని వారు అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరం నిర్వహించిన ఈ బి ఆర్ నర్సింగ్ హోం వారికి ప్రశంసించారు . ఈ వైద్య శిబిరం లో ఉచిత పరీక్షలతో పాటు మందులను అందించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అనురాధ డాక్టర్ బలరాం పాల్గొని ఆరోగ్య సలహాలు మరియు వైద్యం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ కోశాధికారి అబ్దుల్ రహీముద్దీన్,సుజావొ ద్దిన్ తౌఫీక్,సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది హారూన్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## లబ్ధిదారుల అర్హత జాబితాను గ్రామ సభల్లోనే నిర్ణయించాలి

## దేశ బోయిన హరీష్ యాదవ్



*తుంగతుర్తి, జనవరి 19, (ప్రజాజ్యోతి):*

ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు లోను కాకుండా నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జారీ చేయాలని బిఆర్ఎస్ మండల యువజన నాయకులు, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన హరీష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చేందుకు అలవికాని హామీలన్నీ ఇచ్చి అవి నెరవేర్చలేక బూటకపు గణాంకాలతో గ్యారంటీలు నెరవేర్చినట్టు చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజలందరినీ మోసగిస్తున్నదని విమర్శించారు.కాంగ్రెస్ పథకాలు అందించేందుకు చేస్తున్న సర్వేలు సరిగా జరగలేదని ఆరోపించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని, కులగణ లో చేసిన సర్వే ఏమైందని, మళ్లీ గ్రామసభల పేరుతో దరఖాస్తులు చేసుకోవాల ని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సంవత్సరం కాలం మొత్తం దరఖాస్తులు పేరుతో ప్రజలు విసిగిపోయారని, ప్రభుత్వం హామీల అమలు తీరును ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ మహాధర్నాను విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



*తుంగతుర్తి, జనవరి 19, (ప్రజా జ్యోతి):*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రైతులకు ఇచ్చిన హామీల ప్రకారంగా రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 న నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు మహాధర్న కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర నాయకులు తదితరులు హాజరవుతున్నారని మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయికిరణ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు

## ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు ,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , పై నాలుగు పథకాల పై గ్రామ సభలు,నాంపల్లి పట్టణంలో ఈనెల 21న గ్రామసభ

*నాంపల్లి, జనవరి, 19(ప్రజా జ్యోతి):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు నాంపల్లి మండల కేంద్రం లోనీ 32 గ్రామ పంచాయతీలలో ఈనెల 21 నుంచి 24 వరకు ప్రభుత్వ నిర్దేశించిన నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా(వ్యవసాయ ,వ్యవసాయేతర భూములు ) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంశాల పైన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు నాంపల్లి ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్నారు. నాంపల్లి పట్టణ కేంద్రంలో ఈనెల 21న మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల తహశీల్దార్ గుగులోత్ దేవాసింగ్ అధ్యక్షతన గ్రామ సభ జరుగుతుందన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు.ఇట్టి గ్రామ సభలో ప్రత్యేక అధికారులుగా మండల అధికారులు ఎంపీడీవో, తహశీల్దార్, ఎంఈఓ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఆర్ఐ, ఏఈఈ, పిఆర్ అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించబడతాయి. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## పన్నాల రాఘవరెడ్డికి పరామర్శ



నకిరేకల్ జనవరి 19 (ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ కావడంతో ఆదివారం పెన్షర్లు యూనిట్ సభ్యులు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ఇచ్చిన సలహాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. పరామర్శించిన వారిలోఏవీఎం విద్యాసంస్థలఅధినేతకందలపాపిరెడ్డి,రిటైర్డ్ ఉద్యోగులుకందులసోమయ్య, వీరమల్ల రవీందర్, పోతుల వెంకట్ నారాయణ తదితరులు ఉన్నారు.

## సైనిక గ్రూప్ ద్వారా ఉచిత పుస్తకాల పంపిణీ

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్న ఆలేరు ఎస్సై



ఆలేరు జనవరి19(ప్రజా జ్యోతి ):

పేద, మధ్యతరగతి కుటుంబాల నుండి స్టేట్, సెంట్రల్ (ఆర్మీ,సీఆర్పీఎఫ్,సిఐఎస్ఎఫ్, ఐటీబీపీ,బీఎస్ఎఫ్) వంటి తదితర పోలీస్ ఉద్యోగాల కోసం చదివే నిరుపేద కుటుంబాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ని సైనిక్ గ్రూప్ సంస్థ అందించిన స్టడీ మెటీరియల్ ను ఆలేరు ఎస్సై రజనీకర్ చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఎస్సై రజనీకర్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. అందరూ కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించి ఆదర్శప్రాయంగా నిలవాలని, ఇప్పుడు సహాయం తీసుకుంటున్న మీరు ఉద్యోగం సాదించాక నలుగురి సహాయం చేసేలా ఉండాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న సైనిక గ్రూప్ దాతలకు ప్రత్యేకధన్యవాదాలుతెలిపారు.ఈకార్యక్రమంలో సైనికగ్రూప్ఫౌండర్,కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్ ,ఎస్సై ఫైజల్ ,ఎస్సై విజయ,ఏఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ జహంగీర్, అభ్యర్థులు తేదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆలేరు, జనవరి 19 (ప్రజాజ్యోతి ):

అలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు 1989-90 సంవత్సరం బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం ఆలేరు పట్టణంలోని ఇమ్మిడి నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. 35 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. తమకు విద్యను బోధించిన సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. మాకు విద్యను నేర్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యమత్యాన్ని చాటిచెప్పతాయి

### -నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ జనవరి 19 (ప్రజాజ్యోతి )





గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులల్లో ఐక్యమత్యాన్ని యువత ఆత్మస్థైర్యం నింపటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం స్థానిక మినీ స్టేడియంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య స్మారక ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి షటిల్ డబుల్స్, క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించిమాట్లాడారు విద్యార్థులు,యువత మాదక ద్రావ్యాలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ పెట్టాలని ఆయన కోరారు. కొంతమంది యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. క్రీడలు ఆడటం వల్లమానసిక ఉల్లాసాన్ని సేవా భావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్లశంబయ్య, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు, బచ్చుపల్లిగంగాధర్‌రావుకౌన్సిలర్లు గాజుల సుకన్య, గర్షకోటి సైదులు, నాయకులు కొండ వెంకన్న, లింగాల వెంకన్న యాసారపు వెంకన్న, మట్టిపల్లి వీరు, మీనీ స్టేడి యం అధ్యక్షులు కొండ యాదగిరి గౌ డ్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నోముల గోవిందరాజులు,బొజ్జ సుందర్ పాల్గొన్నారు.

## జిహెచ్ఎం శ్రీనివాసరావు ఉద్యోగ జీవితం సమాజానికి ఆదర్శం

నాంపల్లి, జనవరి, 19(ప్రజా జ్యోతి ):

ఒక వ్యక్తి ఉద్యోగం పొందడం అంటే ఎన్నో కలల సహకారం. కృషి, పట్టుదల, అదృష్టంకలయికలసమ్మేళనంఉద్యోగం.కొందరికిఉద్యోగంవన్నెతెస్తేమరికొందరు ఉద్యోగానికి వన్నె తెస్తారు రెండవ కోవకు చెందిన వ్యక్తి మునగాల శ్రీనివాసరావు జిహెచ్ఎం. ఓడ ఎక్కినదాకా ఓడ మల్లయ్య ఓడ దిగినంక బోడ మల్లయ్య అనే సామెత విన్నాం. నేడు సమాజంలో ఉద్యోగం పొందే వరకు కష్టపడి చదివి, ఉద్యోగం వచ్చాక నిర్లక్ష్యంతో ప్రైవేటు వ్యాపకాలతో ఇతర పనులలో నిమగ్నమై ఉన్న వారిని ఎంతోమందిని చూస్తాం. కొద్దిమంది ఉద్యోగం దేవుడిచ్చిన వరంగా భావిస్తూ అంకితభావంతో పనిచేసే వారిని చూస్తాం, ఎవరైతే అంకితభావంతో పని చేస్తారో వారికి సమాజంలో మంచి ఆదరణ కూడా ఉంటుంది. మరిన్ని వివరాల్లోకి వెళితే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన శ్రీ మునగాల శ్రీనివాసరావు 1989లో స్పెషల్ టీచర్ గా నియామకమై, 2001లో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది రంగారెడ్డి జిల్లాలో వివిధ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ, సుమారు 8 సంవత్సరాలు ఎఫ్ ఎ సి హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించి, పదోన్నతి పై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్ కు 2024 జూన్ 13న వచ్చారు. మౌలిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ముష్టి పెల్లి హైస్కూల్లో తనదైన శైలిలో తాను మరియు తన మిత్రుల సహకారంతో పాఠశాలలను విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు కార్యాలయ ఫర్నిచర్ ను పూర్తి స్థాయిలో సమకూర్చారు. అంతేకాక విద్యార్థులపట్ల, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయ బృందంతో కలిసి రాష్ట్రంలోనే మొదటిసారిగా "పాఠశాల నిద్ర" అనే కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లల చదువు మరియు క్రమశిక్షణ తదితర అంశాలను చర్చించి అదేవిధంగా ప్రతి నెల నిర్వహించే పేరెంటు టీచర్ మీటింగ్కు హాజరుకావాలని వివరిస్తూ పిల్లల చదువుకు తాము భరోసా కల్పిస్తామని చెప్పుతూ గ్రామంలో రాత్రి 9 గంటల వరకు విద్యార్థుల ఇండ్లలకు తిరిగి తల్లిదండ్రులను కలుస్తూ రాత్రి పాఠశాలలో నిద్రించడం, గ్రామ ప్రజలతో మమేకమై పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతూ ఒక వినూత్న వరవడిని సృష్టించారు. దీంతో పాఠశాల పట్ల ఉపాధ్యాయుల బోధన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వాసం కలిగించడంతో గైరాజర్ శాతం పూర్తిగా తగ్గించారు. ఉపాధ్యాయులు అంటే బోధనే కాదు సమాజ మార్పులో భాగస్వామి అని నిరూపిస్తూ తన 35 సంవత్సరాల సర్వీసులో ఏ పాఠశాలలో పనిచేసినప్పటికీ ఆ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ ఉద్యోగ జీవితంలో ముందుకు వెళుతున్నారు. ముష్టిపల్లి హైస్కూల్ కాంప్లెక్స్ స్కూల్ కావడంతో తన ఆధీనంలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో మమేకమై విద్యార్థుల పట్ల చదువు పట్ల ప్రత్యేక సూచనలు చేస్తూ చక్కటి నిర్వహణ కావిస్తున్న నేపథ్యంలో 2024 సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ మరియు డీఈవో సమక్షంలో జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా అవార్డును స్వీకరించారు.

## కలెక్టరేట్ ఎదుట నేడు జరిగే గీత కార్మికుల ధర్నాని జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

ఆలేరు, జనవరి19(ప్రజా జ్యోతి ):

తెలంగాణరాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నేడు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆలేరు కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి కల్లుగీతకార్మికులకు పిలుపునిచ్చారు. ఆలేరు కల్లుగీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చెయ్యలేదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరాడు. జిల్లావ్యాప్తంగా గీతా కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా రూ. 2 కోట్ల 67 రూపాయలు బకాయిలు బాధిత కుటుంబాలకు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు, నాలుగు వేల రూపాయల పెన్షన్లు, ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నేడు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ముందు చేస్తున్న ధర్నాకు గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య, నాయకులు నల్లమాస తులసయ్య, బొమ్మ కంటి బాలరాజు, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, సూగాని రాజయ్య, భీమ గాని నరసింహ, బొమ్మ కంటి అంజయ్య, మొరిగాడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూర్ ఎం జనవరి 19(ప్రజా జ్యోతి )

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో 2007-08 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. నాడు విద్య బుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదించిన గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు నరసింహారెడ్డి మహదేవరెడ్డి వీరన్న ఉమేందర్ రెడ్డి అశోక్ రెడ్డి అబ్రహం కరుణాకర్ లక్ష్మి మల్లేశం గన్నారెడ్డి పూర్వ విద్యార్థులు శ్రీకాంత్ రాంబాబు శ్యామ్ గణేష్ దేవేందర్ నవీన్ మంగమ్మ సరిత స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేసేందుకు ఉద్యమాల రూపకల్పన చేయాలి

**: మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి**



*చిలుకూరు జనవరి 19 (ప్రజా జ్యోతి):*

స్థానిక చిలుకూరు మండలం కొండాపురం గ్రామంలో జరిగిన ప్రజానాట్యం మండలి జిల్లా స్థాయి శిక్షణ తరగతుల ముగింపు సభ సభకు అధ్యక్షులుగా చిలుకూరు మండల సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు గారు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ప్రజా ఉద్యమాలకు రూపొందించనున్నట్లు ...కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు తీవ్రతరం చేస్తామని అన్నారు కార్మిక కర్శిక రైతు సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పోరా ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాల్లోకి తీసుకురావడం కోసం కళాకారులు గ్రామ గ్రామాన ప్రజలు చేతిలోంచి చేయడం కోసం ఈ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది.సంవత్సర క్రితం దేశవ్యాప్తంగా రైతాంగం చేసిన పోరాట ఫలితంగా పంటలకు మద్దతు ధర కల్పిస్తామని చెప్పి మోడీ మాట తప్పిందన్నారు.పంటలకు మద్దతు ధర కల్పిస్తామని చెప్పిన హామీని అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రైతు నాయకుడు దల్లేవాల్ ఢిల్లీలో గత 50 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులు చేస్తున్న ఉద్యమాలను నిరవధిక నిరాహార దీక్షలను పగడం చేయాలని భగ్నం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందే తప్ప రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆరోగ్యాన్ని కాపాడాలని ఆలోచన లేక పోవడం దుర్మార్గం అన్నారు. కార్మిక హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేబర్ కోడులు అమలు చేయడం మూలంగా కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో కులాల,మతాల మధ్య వైశామ్యాలు సృష్టిస్తూ మోడీ కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాదాన్ని అమలు చేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై, దళితులపై దాడులు, హత్యలు,దౌర్జన్యాలు,హింస పెరిగిందని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తూ అభ్యుదయ వాదులు, మేధావులు, జర్నలిస్టులు, వామపక్ష వాదులపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ కేసులు బనాయించి జైళ్లలో పెడుతున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉదృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు ఉచిత బస్సు మినహా మరే పథకం కూడా సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు.ఈ నెల 26 నుండి నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12000 ప్రకటించడం సరికాదన్నారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాలని అన్నారు.షరతులతో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ 12 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ వామపక్షాల ఐక్యత కోసం కృషి చేస్తాం జిల్లా వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజలను చైతన్యమనిషి జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాల నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె. నరసింహ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టపల్లి సైదులు సిపిఎం మండల కార్యదర్శి నాగేటి రాములు, మాజీ సర్పంచ్ బుడిగం రామారావు వీరస్వామి, దొంగరి కోటేశ్వరరావు, జయరాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మెట్టగడుపుల ముత్యాలు, మెట్టగడుపుల బచ్చలకూర రాజ్యం, మొలుగూరి నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బచ్చలకూరి రాంబాబు, వేల్పుల వెంకన్న, శ్రీకాంతు, మైబెల్లి పిల్లి వీర మల్లయ్య, గట్టు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై త్రిబుల్ రైడింగ్ వెళ్లకూడదు ట్రాఫిక్ ఎస్సై మల్లేష్

*కోదాడ టౌన్, జనవరి 19 (ప్రజా జ్యోతి):*

బైక్ త్రిబుల్ రైడింగ్ వెళ్తే ప్రమాదకరమని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద వాహన చోదుకులకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.ప్రతి ఒక వాహన దారుడు వాహనాలు నడిపేటపుడు అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.బైక్ పై త్రిబుల్, రైడింగ్ ,వెళ్లకూడదు, మైనర్లు వాహనాలను డ్రైవ్ చేయ రాదన్నారు. ఓవర్ టేకింగ్, సెల్ ఫోన డ్రైవింగ్, ఓవర్ స్పీడు, తో వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు.వాహనదారుల నిర్లక్ష్యంతోనే రోజురోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ మేరకు రోడ్డు ప్రమాదాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా ట్రాఫిక్, ఎస్సై మల్లేష్,, వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్,సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి







*ఆలేరు, జనవరి 19 (ప్రజాజ్యోతి):*

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని, దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆర్మీ అధికారులు దీపక్, సంతోష్‌లు అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల lo ఆలేరు, పోచన్నపేట, దేవరుప్పల ఉన్నత పాఠశాలలకు చెందిన క్యాడేడ్లకు పదో ఎన్సిసి వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ సంబంధించి ఎన్ సీ సీ ఏ సర్టిఫికెట్ విభాగంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించిన వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గల యువతను తయారు చేయడమే ఎన్సిసి ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఎన్సిసి ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా వారి జీవితం బంగారు బాట అవుతుందని అన్నారు. ఈ క్రమశిక్షణ ద్వారా ఆత్మవిశ్వాసం, దేశభక్తి, ఉన్నత లక్ష్యాలు సాధించగలవారవుతారని అన్నారు. శిక్షణతో భవిష్యత్తులో ఏదైనా సాధిస్తామని నమ్మకం పెరుగుతుందని, దేశం కోసం పనిచేయాలని ఆలోచన కలుగుతుందని అన్నారు. రెండు సంవత్సరాల శిక్షణ అనంతరం నిర్వహిస్తున్న ఈ పరీక్షకు సంబంధించి క్యాడేట్లను, వారి వివరాలను పరీక్ష నిర్వహించిన అధికారులు విద్యార్థులకు శారీరక, వ్రాత పరీక్షలు నిర్వహించారు. సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాలలో రాత పరీక్ష, శారీరక విభాగంలో 97 మంది విద్యార్థులకు వ్యక్తిగత సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈ పరీక్షలలో 46 మంది బాలికలు, 51 మంది బాలురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్సిసి అధికారి, ప్రిసైడింగ్ అధికారి దూడల వెంకటేష్, ఫస్ట్ ఆఫీసర్ బాలారెడ్డి, థర్డ్ ఆఫీసర్ కృష్ణ, ఎన్సిసి బెటాలియన్ వరంగల్ అధికారులు, సీనియర్ క్యాడేట్లు అఖిల, వినిల్, శివకార్తీక్, వినయ్, మనోజ్, కిరణ్ కుమార్, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో లయన్స్ క్లబ్, సూర్య క్లబ్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు






*ఆలేరు, జనవరి 19(ప్రజా జ్యోతి):*

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆదివారం రోజు వ్యాపార వేత్త, పద్మశాలి సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జనగామ, కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ, సూర్య లయన్స్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో గ్రామస్తులకు న్యూరో, జనరల్, స్కిన్, యురాలజిస్ట్, గైనకాలజిస్ట్, పిల్లలకు సంబంధించిన వైద్య బృందం పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సలహాలను సూచనలను అందజేశారు. పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ ఎంపీటిసి జూకంటి అనురాధ అనిల్ పాల్గొని మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించి, ఉచితంగా మందులు అందించినందుకు లయన్స్ క్లబ్ జనగామ, కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ, సూర్య లయన్స్ క్లబ్ వాళ్లకి, పద్మశాలి గ్రామశాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మి నారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు గ్రామంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



*ఆలేరు, జనవరి 19 (ప్రజాజ్యోతి):*

1984, 85 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఆలేరు పట్టణంలోని ప్రకాష్ గార్డెన్స్ లో నిర్వహించారు. విద్యార్థులు ఆలేరు పట్టణంలో విద్య అభ్యసించిన తాము ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో నివసిస్తూ పలు రంగాలలో పనిచేస్తూ తాము అందరము ఒక వేదికగా తమ చిన్ననాటి ముచ్చట్లు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తరగతి గదిలో తాము చేసిన అల్లరులు, చిలిపి పనులు జ్ఞాపకం చేసుకుంటూ ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న అనుభవాలను తమ తోటి స్నేహితులతో పంచుకున్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న తాము 40 సంవత్సరాల అనంతరం ఒక వేదికపై కలుసుకోవడం ద్వారా తమ బాగోవులను తెలుసుకుంటూ భవిష్యత్తులో కూడా కష్టసుఖాలలో పాలు పంచుకోవాలని భాష చేసుకున్నారు. తమ ఫోన్ నెంబర్లను ఒకరినొకరు షేర్ చేసుకుంటూ కష్టాలలో కలిసి రావాలని, తమ బ్యాచ్ కి చెందిన పేదవారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పగడాల రాంబాబు, తిరునగరి శ్రీనివాసు, బజ్జూరి రవీందర్, సొల్లేటి కనకభూషణం, ఉప్పలయ్య, పడిగల రాజేశ్వర్, సముద్రాల శ్రీనివాస్, కటకం సుభాష్, చిట్టిమల్ల భాస్కర్, ఎండి అబ్దుల్, సముద్రాల శివ, విజయ్ కుమార్, ఎండి సిరాజుద్దీన్, ఖలీల్, లుంబ, ఎం రమేష్, పద్మలత, పద్మ, అనురాధ, విజయలక్ష్మి, ఇందిరా, రాజేశ్వర్ రెడ్డి, రాములు, బీరు మల్లయ్య, ఎండి అహ్మద్ తదితరులు ఉన్నారు

# సూర్యాపేట లో శ్రీ వేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

### వినియోగదారుల మన్ననలు పొందాలి

*సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి ):*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్‌ను ఆదివారం ప్రారంభించారు.శ్రీ వేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన,నమ్మకమైన సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు.వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందని అన్నారు.నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి,హర్ష,కుమార్,నిర్వహకులు ధరావత్ జాను తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



*నకిరేకల్, జనవరి 19 (ప్రజాజ్యోతి )*

నల్లగొండ పట్టణంలోని 18వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీ చెందిన కందగట్ల కృష్ణ, గీత కుమారుడు నవదీప్(11) ఇంటిపై గాలిపటం ఎగురవేస్తుండగా పైనే వున్నా విద్యుత్ తీగలకు గాలి పటం చుట్టుకుంది. ఇనుపకడ్డీ తో దానిని తీయడానికి ప్రయత్నించే క్రమంలో నవదీప్ విద్యుదాఘాతానికి గురైయాడు. అతని తల్లి దండ్రులకు ఆదివారం నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. 60 శాతం బాలుడు కాలిపోయినట్లు వైద్యులు చెప్పినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా బాలుడి చికిత్స కోసం నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌతం న్యూరో హాస్పిటల్ లో బాధిత కుటుంబానికి రూ.20,200ల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిదులు కర్నాటి నరేష్, బొల్లెని నవీన్, మాదగోని కృష్ణ, దేప అమరేందర్ ఉన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి

### ★ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

*తుంగతుర్తి, జనవరి 19, (ప్రజాజ్యోతి );*

నేను పుట్టి పెరిగిన గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హామీ ఇచ్చారు. నూతనకల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న స్మశాన వాటికకు సుమారు రూ.75 వేల విలువగల 150 ట్రిప్పుల మొరం పోయించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్,గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడగగానే గొప్ప మనస్సుతో స్మశాన వాటికలో మొరం పోయించిన గిరిధర్ రెడ్డికి గౌడ సంఘం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బూడిద మల్లయ్య,బండపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాదగిరి, బండపల్లి సాగర్, మొగుల్ల శ్రీరాములు, లింగయ్య, అండెం బిక్షం,సైదులు, వెంకటేష్, చందు,దశరథ, భూపతి వెంకన్న, మహేష్,జలంధర్,మొగుల్ల రవి,బత్తిని లింగయ్య,బిక్కీ లక్ష్మయ్య, సాయిలు ,వీరమల్ల వెంకన్న, ఇమ్మారెడ్డి లింగారెడ్డి,బండి శేఖర్, మొగుళ్ల మధుసూదన్, బోల్లెపల్లి ఉపేందర్, పసుల అశోక్ యాదవ్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు ఎన్.ఆర్.ఎస్ కళాశాల సహకారం అభినందనీయం

### చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

*కోదాడ టౌన్,జనవరి 19 (ప్రజా జ్యోతి ):*



వాలీబాల్ క్రీడాకారులకు కోదాడ ఎన్.ఆర్.ఎస్ ఐఐటి ఫౌండేషన్ కళాశాల వారు అందిస్తున్న సహాయ సహకారం అభినందనీయమని ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్కె బషీరుద్దీన్ లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కళాశాల వారు అందించిన ఐదువేల విలువగల వాలీ బాల్స్ ను క్రీడాకారులకు అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్ కు మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం జట్టు తరపున కెప్టెన్ వహించిన తురక సాయి రాజును శ్యామ్.వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రధమ బహుమతి సాధించిన ఎస్‌పవిత్రులను వీరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ ఎన్ ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వేణుగోపాల్ మై హోం ఎస్టేట్ మేనేజర్లు చెరుకు అశోక్,విష్ణువర్ధన్‌రావు,ఎస్సె కె వెంకటేశ్వర్లు,ఎస్.కె.ఖలీద్,మంద శ్రీనివాసరావు, సూర్య నారాయణ రావు, పి. కళ్యాణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. కనగల్, తిప్పర్తి, నల్గొండ మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.నేడు ఉదయం 07.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 9.45 గంటలకు నల్గొండ జిల్లా కనగల్ మండలం దర్వేశిపురం గ్రామానికి చేరుకుంటారు. 10:15 గంటలకు దర్వేశిపురం గ్రామంలో కొత్తగా ఎన్నికైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చేత ప్రమాణస్వీకారం చేయిస్తారు. 11:45 గంటలకు కనగల్ మండల కేంద్రంలో జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. 12 గంటలకు 14 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కనగల్, తిమ్మన్నగూడెం రహదారి పనులకు తిమ్మన్నగూడెం గ్రామంలో శంకుస్థాపన చేస్తారు. 12.15 గంటలకు తిప్పర్తి మండలం పజ్జూర్ గ్రామం చేరుకొని గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము భవనాన్ని ప్రారంభిస్తారు. 12.45 గంటలకు పజ్జూర్ గ్రామంలోనే కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. 1:15 గంటలకు తిప్పర్తి మండల కేంద్రానికి చేరుకొని నూతనంగా నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేయడంతో పాటు తిప్పర్తిలో డీసీసీబీ బ్యాంకు నూతన బ్రాంచ్ ను ప్రారంభిస్తారు.1.45 గంటలకు తిప్పర్తి మండల కేంద్రంలో జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు నూతనంగా నిర్మించతలపెట్టిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తారు.తర్వాత సాయంత్రం 4 గంలకు నల్గొండ పట్టణం చేరుకొని వివిధ కార్యక్రమాల్లో పాల్గొని సా. 5 గంటలకు నల్గొండ నుండి బయలుదేరి రాత్రి 7 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

# కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లకు మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఆధ్వర్యంలో ఘన సన్మానం

### కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి వన్నె తేవాలి

### పార్టీలో పని చేసే నాయకులు కార్యకర్తలు అందరిని గుర్తిస్తాం

### మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ల నాయకత్వంలో కోదాడ అభివృద్ధి

### కోదాడ వ్యవసాయ మార్కెట్ ను అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం

### కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు

*కోదాడ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి ):*



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలోని ఎర్నేని బాబు నివాసంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా చైర్మన్గా ఎన్నికైన వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బషీర్ లకు ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరము కలిసి కోదాడ వ్యవసాయ మార్కెట్ను అభివృద్ధి చేసుకుందామన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గం అనిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న అనుభవంతో నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు నాయకులకు తప్పకుండా గుర్తింపు ఇస్తామన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్ షేక్ బషీర్ లు మాట్లాడుతూ తమకు ఇంత ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు కు కృతజ్ఞతలు తెలిపారు అందరి సహాయ సహకారాలతో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తామన్నారు తమకు పదవి కేటాయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి, సహకరించిన సీనియర్ నాయకులకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.కే జబ్బార్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, కాంగ్రెస్ నాయకులు ఒంటిపులి వెంకటేష్, చింతలపాటి శ్రీనివాస్, రావెళ్ళ కృష్ణారావు, నలజాల శ్రీనివాస్, చందు నాగేశ్వరరావు, మందలపు శేషు, నెమ్మాది దేవమని ప్రకాష్ బాబు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి రమా శ్రీనివాస్, కోళ్ల ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కర్రీ శివ సుబ్బారావు, ఖదీర్, కాజా, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, చింత బాబు మాదిగ, కాజా గౌడ్, గంధం పాండు, బొలిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొని సన్మానించారు.

# శ్రీరామచంద్ర ఆలయ మరమ్మతులకు జ్ఞానేందర్ చేయూత

### మరమ్మత్తు పనులకు నిధులు అందజేస్తున్న జ్ఞానేందర్

*ఆలేరు, జనవరి 19 (ప్రజాజ్యోతి ):*

ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలోని శ్రీరామచంద్రస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయ మరమత్తు పనులకు ఆ గ్రామానికి చెందిన భయ్యా జ్ఞానేందర్ లక్ష రూపాయలు అందజేశారు. ఎంతో ప్రసిద్ధికెక్కిన శ్రీరామచంద్ర స్వామి దేవాలయం పాలకుల, అధికారుల నిర్లక్ష్యంతో, భక్తుల ఆదరణలేక, దేవాలయము శిధిలావస్థకు చేరుకున్న వైనంపై ఆదివారం ధర్మ జాగరణ కమిటీ సభ్యులతో మాట్లాడిన భయ్యా జ్ఞానేందర్ దేవాలయం పునర్నిర్మానికి తనవంతుగా లక్ష రూపాయలు అందచేస్తానని వాగ్దానం చేసిన జ్ఞానేందర్ తక్షణమే 50వేల రూపాయలను కమిటీ గౌరవ అధ్యక్షుడు రావి మధుసూదన్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఉదరి రాములు, ఉపాధ్యక్షుడు గంగాధరి ఉపేందర్, గ్రామ పెద్దలు బైరి నర్సయ్య, భీమ గాని పెద్ద నర్సింలు, చింతకాయల అంజయ్య, గోపు మహేందర్ రెడ్డి, చింతకాయల శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల మాస రమేష్, ఎండి అంజాద్, మైల ఆంజనేయులు, కృష్ణ, భయ్యా వెంకటేష్, ఆలేటి గణేష్, శ్రీకాంత్, కుండే గణేష్, మధు, భీమ గాని సాయిరాం, సంప, గంగాధరి కిరణ్, పుట్ట సాయి, జన్నే మహేష్, వంశీ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సామాజిక సేవ కోసం ఫౌండేషన్ స్థాపించడంఅభినందనీయం

**– డి.ఎస్.పి రాజశేఖర్ రాజు**

*మిర్యాలగూడ, జనవరి 19, (ప్రజాజ్యోతి ):*






సామాజిక సేవ,విలువలతో కూడిన మంచి సమాజాన్ని తయారు చేసే ఉద్దేశంతో జనయేత్రి ఫౌండేషన్ స్థాపించడం అభినందనీయమ ని మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర రాజు అన్నారు. పట్టణంలోని రామ చంద్రగూడెం ఎస్ వి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన జనయేత్రి ఫౌండే షన్ చతుర్ధ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫౌండేషన్ షీ టీం సహకారంతో సేవ లందిం చడం సంతోషకరమని, జన యేత్రీ ఫౌండేషన్ కు పోలీస్ సహకారం పూర్తిగా ఉంటుందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు పోకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఉద్యో గాల పేరిట మోసగాల చేతుల్లో యువ కులు మోసపోవద్దని పేర్కొన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సంపత్ కుమార్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమా లలో ముందు ముందు బడుగు బల హీన వర్గాల పిల్లలు చదివే పాఠశాల లను స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పాఠశాలలను బలోపితం చేయా లని కోరారు. సినీ నటుడు సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో న్న ఎంద రో రోగులకు రక్త దానం చేసి జనయేత్రి సభ్యులు ప్రాణ దాతలుగా నిలుస్తున్నారని అభినందిం చారు.సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. జబ ర్దస్త్ ఆర్టిస్ట్ వాసు మాట్లా డుతూ రెండు తెలుగు రాష్ట్రాలో నిరుపేద ప్రజలకు సేవలందిస్తున్న జనయేత్రీ ఫౌండేషన్ ముందు ముందు ఇంటర్నేషనల్ స్థాయిలో సేవలు కొనసాగాలించా లని అన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాప కులు డాక్టర్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ కుల,మత, వర్గ,వైష మ్యాలకు తావు లేకుండా, సహృద యంతో సేవానిరతిని పాటిస్తూ నిస్వా ర్ధంగా నిరుపేద విద్యార్థులకు, రోగు లకు,ఆర్తితో తల్లడిల్లే అభాగ్యులకు సహాయ సహకారాలు ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్య,వైద్యం అందచేయాలనే సంక ల్పంతో పాటు వివిధ రకాలుగా సేవలు చేస్తూ రక్త దాన శిబిరాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేస్తూ,చేపిస్తూ ప్రాణాపాయం నుండి కాపాడుతున్నా మని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబి రాలు ,అన్నదానం, నిస్సహాయులకు ఆర్థికంగా,సహాయ సహకారాలు,రక్త దానాలు, ఇంకా ఇలా ఎన్నో సేవలను అందించామని అన్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత తొలి మహిళా ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, కరాటే గ్రాండ్ మాస్టర్ గోల్డ్ మోడలిస్ట్ నర్రలక్ష్మి సామ్రాజ్యం,మాన వ హక్కు ల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్పర్సన్ చలమల హైమా వతి,సోషల్ వర్కర్ కవిరచయిత తెలం గాణ రాష్ట్ర ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసి డెంట్ డాక్టర్ అజ్మత్ ఖాన్, సామాజిక వేత్త, సీనియర్ లెక్చరర్ చిలివేలు శంకర్,హైకోర్టు న్యాయవాది హమీ ద్, ప్రముఖ వైద్యు లు జాడి రాజు,బా లాజీ,తులసి రామ్, నాగుర్, అర్బాష్ ఖాన్,వికాష్,వివిధ జిల్లాల సభ్యులు పాల్గొన్నారు.

# లెన్స్ వేర్ ఆప్టికల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ రామ్మూర్తి యాదవ్**

*సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి ):*



లెన్స్ వేర్ ఆప్టికల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో నూత నంగా ఏర్పాటు చేసిన లెన్స్ వేర్ ఆప్టికల్స్ షాప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో మల్టీ బ్రాండెడ్ ఆప్టికల్స్ షాప్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.మనిషికి కళ్లు అత్యంత ప్రధానమని,కళ్లకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం నిర్వాహకులు ఉప్పుల లింగయ్య,నిమ్మన గౌటి శివసాయి మాట్లాడుతూ మల్టీ బ్రాండెడ్ ఆప్టికల్స్ తో లెన్స్ వేర్ ఆప్టికల్స్ ప్రారంభించినట్లు తెలిపారు.కంప్యూటరైజ్డ్ ఐ టెస్టింగ్ తో కంటి సమస్యలను గుర్తించి తగిన ఆప్టికల్స్ అందించడం జరుగుతుందన్నారు.అన్ని రకాల సన్ గ్లాసెస్ లభించనున్నట్లు తెలిపారు.ప్రారంభోత్సవ సందర్భంగా తాము అందించే ప్రత్యేక రాయితీలను సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి కరుణాకర్,నిమ్మల వెంకన్న,ఫరూక్,కందిమల్ల మధుసూదన్,వీరబోయిన పోరమల్లు,గుండాల సందీప్,బోయిన గణేష్,ఉప్పల గంగయ్య,వీరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు మోగించాలంటున్నా మాదిగ జర్నలిస్టులు

**డప్పుతో దరువు వేద్దాం... ఎస్సీ వర్గీకరణ సాధిద్దాం హాలో మాదిగ జర్నలిస్ట్ చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వేయి గొంతులు సభకు తరలిరావాలి**

*కోదాడ టౌన్,జనవరి 19 (ప్రజా జ్యోతి ):*



హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తారీకున లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు మాదిగ జర్నలిస్టులందరూ హాజరుకావలని సూర్యాపేట జిల్లా తరపున పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎం జె ఎఫ్ రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగ రాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిడమర్తి గాంధీ , బంక వెంకటరత్నం రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టు తరలిరావాలని ఆయన అన్నారు.ఈ నేపథ్యం లోనే వర్గీకరణ సాధకుడైన మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సమాజానికి మేల్కొలు పైన డప్పు మాదిగ అస్థిత్వ దరువులను మోగించింది. వర్గీకరణ సాధన త్వరిత గతిన అమలుజేయాలనే ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్వహిస్తున్న లక్ష డప్పులు –వేల గొంతులై కార్యక్రమం విజయవంతం చేయాల న్నారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా మాదిగ జర్నలిస్టుల నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘు పడిశాల మాతంగి సురేష్, చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, మందుల రాంబాబు, నేలమర్రి శ్రీకాంత్, తోళ్ల గురు నాథం తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల ఉషయ్య

*నార్కట్ పల్లి జనవరి 19 (ప్రజా జ్యోతి ):*

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం షేరుబావి గూడెం గ్రామానికి చెందిన అలుగు బెల్లి బిక్షం రెడ్డి కూతురు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పాల్గొని చిన్నారుల ఆశీర్వదించారు. కొలను రాజేందర్ రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం తాజా (మాజీ) ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నేతగాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, బత్తుల జలంధర్ రెడ్డి, పబ్బత్ రెడ్డి సంతోష్ రెడ్డి, బత్తుల సురేందర్ రెడ్డి, బత్తుల శీను పాల్గొన్నారు.

# మాదాసు చంద్రశేఖర్ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు ద్యైద రవీందర్



*నార్కట్ పల్లి జనవరి 19( ప్రజా జ్యోతి ):*

అక్కెనపల్లి తాజా (మాజీ) సర్పంచ్ ఇటీవల పాముకాటుతో గురి కావడంతో ఆయనను స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు ద్యైద రవీందర్ పరామర్శించి.ఆరోగ్యపరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఎండి యూస్,సతీష్,గిరి,పాల్గొన్నారు.

# ఉద్యోగుల వయసు పెంపు ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

**–డివైఎఫ్ఐ**

*నకిరేకల్, జనవరి 19 (ప్రజాజ్యోతి )*

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వయస్సు పెంపు ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గద్దపాటి సుధాకర్ డిమాండ్ చేశారు.ఆదివారం నకిరేకల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే మళ్ళీ ప్రభుత్వం వారి పదవి విరమణ వయసు పెంచాలని ప్రతిపాదనని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.దీనివలన నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఈ ఆలోచనను అమలు చేయాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులందర్నీ ఏకం చేసి పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్, శంకర్, శాంతి కుమార్, రవీందర్, సైదులు, వీరేష్,నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేత



*నకిరేకల్, జనవరి 19 (ప్రజా జ్యోతి )*

మండలంలోని తాటికల్ గ్రామంలో ఏకలవ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం బహుమతులు అందజేశారు . బచ్చుపల్లి గంగాధర్ రావు,గాదగోని కొండయ్య,లింగాల వెంకన్న,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*తిరుమలగిరి (సాగర్), జనవరి 19, (ప్రజాజ్యోతి ):*

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.యస్ పార్టీ మండల యువజన నాయకులు పాతనబోయిన సురేష్ గారి మాతృ మూర్తికి ఇటీవల పాముకాటుకు గురై, చికిత్స పొందిన విషయం తెలుసుకుని ఆదివారం నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి పరామర్శించారు. సురేష్ తల్లి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో మండల బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగెండ్ల వెంకట్ రెడ్డి, మహేశ్వరం రాం బాబు, వనమాలు, పాతనబోయిన భాస్కర్, మల్లయ్య యాదవ్, జూపల్లి ప్రశాంత్, పెద్ద భాస్కర్, గోపి, నరేష్, నేతి శంకరయ్య, పుల్లయ్య తదితరులున్నారు.



## అరులైన వారికి రేషన్ కార్డులు అందించాలి

### బీజేవైఎం మాజీ అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ గౌడ్



**ఆలేరు, జనవరి 19 (ప్రజాజ్యోతి ):** ఆర్థికంగా వెనుకబడి దారిద్ర రేఖకు దిగువన నివసించే అర్హులైన పేద ప్రజలకే తెల్ల రేషన్ కార్డులు అందించాలని బీజేవైఎం మాజీ అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతిస్తూ తెల్ల రేషన్ కార్డులను అందించే విషయంలో అధికారులు నిజాయితీతో, నిష్పక్షపాతంగా అర్హులైన పేద ప్రజలకు అందించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా ప్రతి పేదవాడిని గుర్తించి పరులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల జారీలో నిబంధనల ప్రకారం రేషన్ కార్డులు అందజేయాలని ఆర్థికంగా ఉన్న వారిని గుర్తించి వారిని అనరులుగా గుర్తించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వడం వల్ల ఆర్థికంగా వారికి స్వాలంబన దొరుకుతుందని, కేంద్ర ప్రభుత్వం అందించే ఆహార ధాన్యాల సద్వినియోగం జరుగుతుందని అన్నారు.

## ఓపెన్ స్కూల్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### కో ఆర్డినేటర్ కొనమంచిలి శ్రీనివాస్




**తిరుమలగిరి (సాగర్), జనవరి 19, (ప్రజాజ్యోతి ):** ఓపెన్ స్కూల్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కో ఆర్డినేటర్ కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ ఇంటర్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వాళ్ళు తిరిగి విద్యను ప్రాంభించుకోవచ్చని అన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ లోనీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేసి పిసిపి తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ జార్జ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశ్వవ స్వామి చైర్మన్ గుండ్ల రమేష్ ఎన్నిక





**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి )** మున్సిపాలిటీలోని ముక్తపుర్ లో శ్రీ చెన్నకేశ్వవ స్వామి దేవాలయ నూతన చైర్మన్ ను స్థానిక కౌన్సిలర్ దారెడ్డీ మంజుల వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గుండ్ల రమేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అండదండలతో దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జనవరి 26న పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు మునుకుంట్ల చంద్రమౌళి కార్యదర్శి కొండమడుగు భీమయ్య మాజీ ధర్మకర్తలు ఊడుగు శ్రీకాంత్ గోదాసు శ్రీశైలం కార్యవర్గ సభ్యులు మోడెపు అశోక్ గౌడ్ నాయకులు మునుకుంట్ల రఘు కొండమడుగు రాజు మునుకుంట్ల పోషయ్య పుట్టపక రమేష్ గోలను కొండ భిక్షపతి గుండ్ల వేణు పాండు పుట్టపక వీరస్వామి గోదాస్ బాలయ్య గుండ్ల దర్శనం కొమ్ము జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అసమర్ధ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

### తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకే భవిష్యత్తు... కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




**కోదాడ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి ):** మాయ మాటలతో ప్రజలను మోసం చేసి అమలకు నోచుకోని హామీలను ఇచ్చిన అసమర్ధ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం దుర్గా పురం లోని వారి నివాసంలో కోదాడ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్యక్షతన జరిగిన పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న పార్టీ తమదే నని మరల అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి గడప,గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ప్రజలకోసం నిరంతరం పని చేశామని ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయమో ప్రజలందరికీ తెలిసి వచ్చిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కెసిఆర్ చేసి చూపించారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు మరల తాము అధికారంలోకి రాలేమని పై నుంచి కింది స్థాయి వరకు ఎవరికి తోచినంత వారు దోచుకుంటున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి సాగిస్తున్న పాలనను గడపగడపకు తీసుకువెళ్లి ప్రభుత్వవైఫల్యాలను ఎండగట్టాలన్నారు. పోరాటాలు బి ఆర్ ఎస్ కు కొత్తేమీ కాదని పోలీస్ కేసులకు భయపడేది లేదన్నారు. మరలా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మేదర లలిత, మామిడి రామారావు, కోఆప్షన్ సభ్యులు సాధిక్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, సంపేట ఉపేందర్, కర్లసుందర్ బాబు, కాసాని మల్లయ్య, ఇమ్రాన్ ఖాన్, బత్తుల ఉపేందర్, చీమ శ్రీను, అబ్దుల్ రహీం, అబ్బు, ఆరిఫ్ పాల్గొన్నారు.

## అంగన్ వాడి ఆయా కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాలకవీడు, జనవరి 19 (ప్రజాజ్యోతి ):** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం కోమటికుంట గ్రామం అంగన్వాడి ఆయా షేక్ హలీమా హార్ట్ ఎటాక్ తో జనవరి 8నచనిపోవడం జరిగింది. వారియొక్క కుటుంబానికి అంగన్వాడీ టీచర్లు జాన్ పహాడ్ సెక్టార్ వారంతా కలిసి, కాటూరి వసుంధర, సెక్టర్ లీడర్, పఠాన్ షాహిన్ సుల్తాన్ ,కర్ణాటి ధనమ్మ, వంగాల నాగమ్మలు కలిసి ఆయమ్మ కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

## ఆలేరు లో 21నుండి గ్రామ సభలు

**ఆలేరు, జనవరి 19 (ప్రజాజ్యోతి ):** ఈనెల 21 నుండి 24 వరకు ఆలేరు మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆలేరు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలలో అర్హులైన వారిని గుర్తించే క్రమంలో నాలుగు రోజులపాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న మండలంలోని కంది గడ్డ తండా, శర్బనాపురం, రాఘవపురం, మంతపురి లో, 22న కొల్లూరు, టంగుటూరు, శ్రీనివాసపురం, మదనపల్లి, 23న గుండ్ల గూడెం, గొలనుకొండ, పటేల్ గూడెం, తూర్పు గూడెం లో, 24న కొలనుపాక, సారాజిపేట గ్రామాలలో సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు అందజేసిన లబ్ధిదారులు, నూతన రేషన్ కార్డుల కోసం అర్హులైన వారు గ్రామసభలో అధికారుల కు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

## ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు

### ఘనంగా హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు

### టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి






**కోదాడ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి ):** ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల ప్రసిద్ధిగాంచిన హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు 75వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల నడుమ అన్ని పార్టీలకు చెందిన నాయకులు గంధమును శిరసునధరించి మేళతాళాలతో ఊరేగింపుగా దర్గావద్దకు తీసుకువచ్చారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఇటువంటి ఉత్సవాలు ప్రజల్లో ఐకమత్యాన్ని చాటి చెపుతాయని అన్నారు. హజరత్ ఖజా గరీబ్ నవాజ్ దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుసు నిర్వాహకులు షేక్. భాజన్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు షాబుద్దీన్, కర్రీ. సుబ్బారావు, డేగ. శ్రీధర్, సిపిఎం నాయకులు ముత్యాలు, ఎమ్మార్పీ నాయకులు ఏపూరి రాజు, దర్గా ముజావర్ కాజా, బచ్చు అశోక్, అలీ భాయ్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ



**రామన్న పేట, జనవరి 19 (ప్రజాజ్యోతి )** రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గర్దాసు యాదగిరి, జిల్లాల సుభద్ర మృతిచెందారు. ఆదివారం నాడు స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణి నర్సయ్య, జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, గుత్తా నర్సిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, మందడి గోపాల్ రెడ్డి, పెద్దగోని వెంకటేశ్, మల్లం మల్లయ్య, కేస కిరణ్, పబ్బు మచ్చేందర్, కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.



- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధికారుల నిర్వాకం
- పోస్టుల నియామకంలో పైరవులకే పట్టం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు
- ఒక్కరికే మార్కులు ఎక్కువ రావడం పై అభ్యంతరం
- పేపర్ లీకేజీ జరిగిందంటూ ఆరోపణలు
- కలెక్టర్, డిఎంఈ కి ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడి
- పారదర్శకంగా నియామకం చేపట్టాలని డిమాండ్
- సమాచార హక్కు చట్టాన్ని ధిక్కరిస్తున్న అధికారులు
- సామాజిక కార్యకర్తల ఆగ్రహం

# పారదర్శకతకు... పాతర...

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిబంధనలకు నీళ్లకొదిలేసిందనే విమర్శలు మిన్నంటుతున్నాయి. అభ్యర్థుల నియామకాల్లో అర్హత ఉన్నవారిని కాకుండా తమకు నచ్చినవారికి, మెప్పించిన వారికి ఉద్యోగాలు కల్పించడం ఈ విమర్శలకు బలం చేకూర్చుతోంది. జిల్లా స్థాయి ఉద్యోగ నియామకాల్లో పైరవీలకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పారదర్శకతకు పాతరేసిన వైనం వెలుగులోకొచ్చింది. ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం ప్రకారం వివరణకోరినప్పటికీ తమకు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూసే నిరుద్యోగులు తమ ఆవేదనను మీడియా కు వెల్లడించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఈ వ్యవహారం పై వివరాల్లోకెళ్తే.. నలగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పరిధిలోని ఈ ఆర్ టి సెంటర్ లో కాంట్రాక్ట్ పద్ధతిన ఒక మెడికల్ ఆఫీసర్, ఒక డేటా మేనేజర్ పోస్టుల భర్తీకి గత సెప్టెంబర్ నెలలో ఆర్ సి నెంబర్ 3083/ఏఆర్టి/సిఎస్టి/టిఎస్ఏసిఎస్/2023-24 ను గత సెప్టెంబర్ నెలలో జారీ చేసింది.ఆ నోటిఫికేషన్ ప్రకారం ఒక మెడికల్ ఆఫీసర్, ఒక డేటా మేనేజర్ పోస్ట్ ను భర్తీ చేయాల్సి ఉంది. దరఖాస్తుల స్వీకరణ 24 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు ప్రకటించిన అధికారులు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, మెరిట్ లిస్ట్, మెరిట్ అభ్యర్థుల జాబితాపై కాలగడువును నోటిఫికేషన్ లో స్పష్టంగా పేర్కొనలేదు.దింతో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎదురు చూపులు తప్పలేదు. పరీక్షను ఎప్పుడు పెడతారా అని ఎదురు చూస్తున్న అభ్యర్థులకు సుమారు 3 నెలల తర్వాత డిసెంబర్ 27వ తేదీ రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఔట్సోర్సింగ్ ఏజెన్సీకి సంబంధించిన ఓ వ్యక్తి నుండి ఫోన్ కాల్ రావడంతో పాటు మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ ప్రకారం గత డిసెంబర్ 30వ తేదీన 30 మార్కులకు రాత పరీక్షను నిర్వహించారు. ఇందులో డాటా మేనేజర్ పోస్ట్ కు మొత్తం 40 కి పైగా దరఖాస్తులు వచ్చినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.కాగా వారిలో అర్హత లేని వారిని రిజెక్ట్ చేసి పరీక్షకు 13 మందిని మాత్రమే అధికారులు ఎంపిక చేశారు. ఆరోజు నిర్వహించిన పరీక్షకు 12 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ఆ పరీక్ష ఫలితాలను వెల్లడించకుండానే జనవరి 10వ తేదీన కంప్యూటర్ టెస్ట్ అంటూ మరో పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ పరీక్షకు 12 మంది లోని నలుగురుని మాత్రమే ఎంపిక చేయగా వారు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అప్పటి వరకూ ఎలాంటి అభ్యర్థుల మెరిట్ లిస్ట్ ప్రకటించకపోవటం, అభ్యంతరాలు కోరకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉద్యోగ నియామకాల్లో అర్హులైన వారిలో మెరికల్లాంటి అభ్యర్థుల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయటం పరిపాటి.కానీ పరీక్ష నిర్వహించిన అనంతరం ఫలితాలను వెల్లడించకుండా కాలయాపన చేశారు. అభ్యర్థుల నుండి ఒత్తిడి పెరుగుతుండడంతో ఈ నెల 16 వ తేదీన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఏ అర్ టి సెంటర్ లో మెరిట్ లిస్టు ను గోడకు అంటించారు. పరీక్ష రాసిన 12మంది అభ్యర్థులు అది చూసి అవాక్కయ్యారు. ఈ 12 మందిలో ఒక్కరికి మినహాయించి ఎవరికి కూడా సగానికి కూడా మార్కులు రాకపోవడం గమనార్హం. మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేసే వారి బంధువైన ఒకరికి మాత్రమే అధికంగా మార్కులు రావడంతో మిగతా అభ్యర్థులంతా అభ్యంతరం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ కారణంగానే ఆ ఒక్కరికి మార్కులు అధికంగా వచ్చాయని మిగతా అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ మరొక విశేషం ఏంటంటే మెరిట్ లిస్ట్ ప్రకటించిన రోజే అభ్యర్థులకు ఫోన్ చేసి తిరిగి మరొకసారి కంప్యూటర్ పరీక్షను శనివారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందించారు. అయితే ఈసారి నలుగురికి మాత్రమే కాకుండా 12 మందికి సమాచారం అందించడంతో 10 మంది అభ్యర్థులు సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకొని సూపరింటెండెంట్ తో మాట్లాడరు. మెరిట్ లిస్టులో అభ్యంతరాలు ఉన్నాయని తిరిగి పరీక్షను నిర్వహించాలని కోరారు. 12 మందిలో నలుగురిని ఎంపిక చేసి మళ్లీ 12 మందికి సమాచారం ఇవ్వటం వెనకాల ఆంతర్యం ఏంటని సూపరింటెండెంట్ ను నిలదీశారు. ఎన్ని చెప్పిన తిరిగి పరీక్ష నిర్వహించడం జరగదని సూపరింటెండెంట్ వారికి స్పష్టం చేశారు. కంప్యూటర్ టెస్ట్ కు హాజరు కాకుండానే వెనుతిరిగిన అభ్యర్థులకు ఆ శాఖతో సంబంధం ఉన్న ఓ ఔట్సోర్సింగ్ వ్యక్తి పరీక్షకు హాజరుకావాలని, కావాలంటే పై అధికారులకు తర్వాత ఫిర్యాదు చేయవచ్చు అని చెప్పడంతో 9 మంది పరీక్షకు హాజరు కాగా ఒక అభ్యర్థి మాత్రం ఉద్యోగం ఇవ్వాల్సిన వారిని ఎప్పుడో సెలక్షన్ చేశారని, అలాంటప్పుడు ఇలాంటి పరీక్షలు ఎందుకు పెడుతున్నారు? మా సమయాన్ని ఎందుకు వృధా చేస్తున్నారు? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడి నుండి పరీక్షకు హాజరుకాకుండానే వెళ్లిపోయారు. మరొకరు పరీక్షకు ఆలస్యంగా రావడంతో 9 మందికి మాత్రమే అధికారులు కంప్యూటర్ టెస్ట్ ను నిర్వహించారు. మెరిట్ లిస్టులో అధికంగా మార్కులు వచ్చిన అభ్యర్థికే పోస్ట్ ను కట్టబెట్టేందుకు అధికారులు సిద్ధమైనట్లు తెలిసింది. అయితే అభ్యర్థులు మాత్రం కావాలనే రాత పరీక్షలో ఆమెకు ఎక్కువ మార్కులు వేశారని, మిగతా కంప్యూటర్ టెస్ట్ 10 మార్కులకే నిర్వహించారని, ఈ టెస్ట్ లో పదికి పది మార్కులు తెచ్చుకున్న ఆ పోస్టు తమకు రాదని, అధికారులు అనుకున్న వ్యక్తికే దక్కుతుందని వాపోతున్నారు.

## నియామకం సక్రమం కాదు..అక్రమమే.!

నియామకం నిబంధనల ప్రకారం జరుగుతున్నట్లయితే మొత్తం వచ్చిన దరఖాస్తులలో రిజెక్ట్ చేసిన వారి వివరాలు.. ఏ విధంగా ఎందుకు రిజెక్ట్ చేశారో బోర్డు పై డిస్ప్లే చేయాలి. అదే విధంగా ఎంపికైన అభ్యర్థుల వివరాలు కూడా అనగా అభ్యర్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, విద్యార్హతలు, ఎక్కడ పని చేశారో (ఎక్స్పీరియన్స్) ఆ వివరాలను కూడా డిస్ ప్లే చేయాల్సి ఉంటుంది. అలా చేయకపోవడంతో నియామకం సక్రమంగా జరగటం లేదని, అక్రమంగానే జరుగుతుందని చెప్పడానికి ఇదొక నిదర్శమని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నియామకం పూర్తిగా కక్షపూరితంగా, స్వార్ధంతో జరుగుతుందని మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ బంధు అయినందునే వారికి పోస్టును కట్ట పెట్టేందుకు నియామకం అక్రమంగా చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

## సమాచారం ఇవ్వడం పట్ల అభ్యంతరం..

పోస్ట్ నియామకానికి సంబంధించి పరీక్ష తేదీలను, సమయాన్ని ఓ ఔట్సోర్సింగ్ కు చెందిన వ్యక్తి ఫోన్ చేసి సమాచార ఇవ్వటం పట్ల కూడా అభ్యర్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వీరిని ప్రోత్సహిస్తుందా అంటూ మండిపడుతున్నారు. ఆఫీసు ఇన్వార్డులో ఇచ్చిన సమాచారం అతనికి ఎలా పోతుంది. అతని ద్వారా ప్రభుత్వ సమాచారాన్ని బయటికి చేరవేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు. ఇలా జరుగుతున్నప్పుడు ప్రశ్న పత్రం లీకు కాకుండా ఎలా ఉంటుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాపాలనలోను అర్హులకు దక్కని న్యాయం..!

ప్రజా పాలనలోనూ తమకు న్యాయం జరగడం లేదంటూ జిల్లాలోని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పరిధిలోని పోస్టుల భర్తీలలో అనేక అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, కార్యాలయంలో పని చేసే బంధువులకు, పైరవీలకే పెద్దపీట వేస్తూ, ముడుపులు చెల్లించిన వారికి పోస్టులను కట్టబెడుతున్నారంటూ ఆరోపిస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన వివిధ రకాల పోస్టుల భర్తీలో అనేక కార్యక్రమాలు జరిగాయని వాటిపై లోతైన విచారణ జరిపించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కాలంలోనూ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డిపిఓ పోస్టు నియామకంలోను అక్రమం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. అందులోనూ అర్హులకు కాకుండా అనర్హుడైన వ్యక్తికి పోస్టును కట్టబెట్టారని ఆరోపిస్తున్నారు. ఇలా నల్లగొండ జిల్లాలో ఏ శాఖలో పోస్టుల భర్తీ జరిగిన రాజకీయ పలుకుబడి, ముడుపులు చెల్లించిన వారకే కట్టబెడుతున్నారని అర్హులను అదా పాతంలోకి తొక్కి వేస్తున్నారని, ఎంతో కష్టపడి చదివినా, అన్ని అర్హతలు ఉన్న ఉద్యోగాలు పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇంతటితో ఆపేది లేదని, ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేయడంతో పాటు, సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశామని, జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేస్తామని పేర్కొంటున్నారు. ఇలా అన్యాయం చేస్తూ పోతూ ఉంటే మాకు ఎప్పుడు న్యాయం జరుగుతుంది? ప్రజా పాలనలోనైనా మాకు న్యాయం జరిగేది లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయి విచారణ జరిపి అర్హులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, పోస్టుల నియామకంలో జిల్లా మంత్రి నిరుద్యోగులకు ప్రత్యేక శ్రద తో నాయ్యం చేయాలని కోరుతున్నారు.

## సహచట్టమా...మా చుట్టమే!

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేసే ఏ ఒక్క అధికారికి సహచట్టం పై అవగాహన లేదని సామాజిక కార్యకర్తలు, పలువురు సహ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో, మెడికల్ కళాశాలలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అన్ని సక్రమంగా జరిగినప్పుడు వివరాలు వెల్లడించడానికి ఎందుకు సంశయిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. గత 2022 సంవత్సరం నుండి పెట్టిన దరఖాస్తులకు నేటికీ సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, కావాలని వ్యక్తులను కన్ఫ్యూజ్ చేస్తూ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ సహ కార్యకర్త సమాచారం కోసం గత 2022లో దరఖాస్తు చేసిన నేటికీ సమాచారం ఇవ్వలేదని సూపరింటెండెంట్ ను నేరుగా కలిసి సమాచారం ఇవ్వమని అడిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం 6(1),19(1) దరఖాస్తు చేశానని, సమాచారం ఇవ్వకపోతే నేరుగా సూపరింటెండెంట్ ను కలిసి అడిగానని చెప్పారు. విద్య అర్హతల నిజ ప్రతులు(విద్య అర్హతల సర్టిఫాయిడ్ జిరాక్స్ కాపీలు) సర్టిఫికెట్ ల కాపీలు అన్ని, ఎలాంటి నియామకానికి సంబందించిన పత్రాలైన ధ్రువీకరించిన నిజ ప్రతులు ధరఖాస్తు దారునికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని కేంద్ర సమాచార కమిషన్ 2006 నుండి 2025 జనవరి వరకు ఎన్నో సార్లు తీర్పులు ఇవ్వటం జరిగింది. వాటిలో కొన్నింటిని జడ్జిమెంట్ కాపీలను సూపరింటెండెంట్ కు చూపించడం జరిగిందని తెలిపారు. అయినా కూడా సమాచారం ఇస్తే మా ఉద్యోగాలు ఎక్కడ పోతాయోననే భయంతోనే సమాచార ఇవ్వడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారి కూడా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో సహ చట్టంపై శిక్షణ కూడా తీసుకున్నానని చెప్పారని అలాంటప్పుడు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎలాంటి నియామకాల ప్రక్రియలు కోన సాగించేటప్పుడు నోటీసు బోర్డు పై అట్టి నియామకాలకు సంబంధించి పూర్తి వివరాలు ఎందుకు డిస్ ప్లే చేయటం లేదు. అంటే వారి తప్పులు, అక్రమాలు బయట పడతాయానే కదా పెట్టడం లేదు. 2014 నుండి కూడా ఇదే తంతు జరుగుతుంది. గతంలో హైకోర్టు ఉత్తర్వులు లెక్క చేయలేదు. ప్రస్తుతానికి మెడికల్ ఆఫీసర్, డేటా మేనేజర్ పోస్ట్ ఆభర్థుల వివరాలు నోటీసు బోర్డు పై పెట్టలేదు. ఇదే దానికి నిదర్శనం. ఇకనైనా జిల్లా కలెక్టర్ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అక్కడ జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ సంబంధిత అధికారులపై చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సహ కార్యకర్త డిమాండ్ చేస్తున్నారు. అలా చేయని పక్షంలో జిల్లా కలెక్టర్ ను కూడా హెచ్ఆర్సీకి పిలవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఐతే అతను ఇప్పటికే హెచ్ ఆర్ సి, లోకాయుక్త కు వెళ్లినట్టు విశ్వసనీయ సమాచారం.

## తూచా తప్పకుండా నిబంధనలు పాటిస్తున్నాం..

**డాక్టర్ అరుణకుమారి ( ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ నల్గొండ )**

నియామకానికి సంబంధించి వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను నేరుగా కలవగా... ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం విధివిధానాలు, నియమ నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తున్నాం. అవినీతికి తావు లేకుండా నియమాక ప్రక్రియ చేస్తున్నాం. సందేహాలు ఉంటే సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే వివరాలు వెల్లడిస్తాం. అవినీతికి తావిస్తూ అక్రమంగా, అనర్హులను అర్హులుగా ప్రకటిస్తున్నామని అభ్యర్థులు అనుకుంటే ఫిర్యాదు చేయాలి. అలా చేస్తే ఎంపికను రద్దు చేస్తామని తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**రామన్న పేట,జనవరి 19 (ప్రజా జ్యోతి )**

రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు నరేష్ భార్య రమ్య ఇటీవల మృతిచెందారు. మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివ కృష్ణ, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య, దావూనూరి వెంకటేష్, ఏళ్ల సంజీవ రెడ్డి,మండల కార్యదర్శి బెజ్జంకి శివకుమార్ చారి, బిజెపి సీనియర్ నాయకులు రాపోలు స్వామి, జెల్ల లక్ష్మీనారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల నియామకం



**రామన్న పేట, జనవరి 19ప్రజా జ్యోతి**

రామన్నపేట మండల పరిధిలోని నిదానపల్లి, లక్ష్మాపురం, శోభనాద్రిపురం గ్రామాలలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మేడి శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు నల్ల స్వామి హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను గ్రామ గ్రామాన బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ కమిటీలు నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిదానపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా వర్కల.శ్రీనివాస్ మాదిగ, లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా చిత్రకంటి స్వామి మాదిగ, శోభనాద్రిపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎర్ర రాజకుమార్ మాదిగ లను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఎన్నికైనట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ తెలిపారు.

## 21న రైతు మహాధర్నాను విజయవంతం చేయండి

**నకిరేకల్, జనవరి 19 (ప్రజాజ్యోతి )**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను ఎండగట్టేందుకు రైతుల పక్షాన ఈనెల 21న తలపెట్టిన బిఎస్ఆర్ పార్టీ రైతు మహాధర్నా కార్యక్రమఓ లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. ఆదివారం నకిరేకల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 హామీలు 420 హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కండిషన్ లేకుండా రుణమాఫీ చేస్తానని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న మా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఇతర నాయకుల పై అక్రమ కేసులు బనయిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి. వాటిని అమలు చేసే వరకు రైతుల పక్షాన, వృద్ధుల పక్షాన, మహిళల పక్షాన, ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొప్పుల ప్రదీప్ రెడ్డి, సోమా యాదగిరి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మార వెంకట్రెడ్డి, మాజీ ఎంపిటిసిలు రాచకొండ వెంకట్ , గుర్రం గణేష్, నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, నోముల కేశవరాజు , గొర్ల వీరయ్య, పాల్గొన్నారు.

# రాచకొండలో బయటపడిన మరో శివలింగం

**చంద్ర లింగం ఆకారంలో దర్శనమిచ్చిన శివలింగం**


**600 ఏళ్ల క్రితం రాచకొండ నేలిన సింగభూపాలుడు పూజించిన శివలింగం**

**ఇప్పటికే అతి పెద్ద శివలింగము బయటపడి నిత్య పూజలు అందుకుంటున్న వైనం**

**శివలింగానికి కాపలాగా వెనక రాతి బండకు నాగ కన్యల దేవతా విగ్రహాలు**

**రాచకొండలో అనేక దేవాలయాలు గుళ్ళు గోపురాలు నిర్మించిన నాటి రాజులు**









**సంస్థాన్ నారాయణపురం, జనవరి 19, (ప్రజాజ్యోతి ):**

రాజులేలిన రాచకొండలో మరో శివలింగం బయటపడింది. ఇప్పటికే 13 ఏళ్ల క్రితం అత్యంత భారీ శివలింగం భూమిలోనుండి బయటపడి నిత్య పూజలు అందుకుంటున్నది. నేడు అత్యంత అపురూపమైన చంద్రలింగం ఆకారంలో బండపై చెక్కిన మరో శివలింగం బయటపడింది. శివలింగం వెనక భాగంలో భారీ బండ రాయి ఉన్నది. దానికి నాగ కన్య దేవతల విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. శివలింగానికి కాపలాగా ఉన్నట్లుగా ఆ దేవతామూర్తుల విగ్రహాలు కనిపిస్తున్నాయి. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి పడమర దిక్కున, కుడి వైపు అహల్యానది పరివాహకం రాతి ప్రహరీ గోడలకు దిగువన ఈ చంద్రలింగాకారం బయటపడింది. అత్యంత ప్రకృతి శోభాయ మానం కలిగిన ప్రాంతంలో ఈ శివలింగం కనిపిస్తున్నది. ఇప్పటివరకు మట్టిలో కూరుకుపోయిన ఈ శివలింగాన్ని పశువుల కాపర్ల ద్వారా సమాచారం బయటకు వచ్చినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న రాజప్ప సమితి సలహాదారు కడారు అంజిరెడ్డి నాయకత్వంలో కమిటీ సభ్యులు మరికంటి రవీందర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, నర్సింగరావు, అర్చకులు లక్ష్మణాచార్యులు, చిత్రకారుడు కొల్లూరు సాలువా చారి, భక్తులు వెళ్లి శుభ్రం చేసి పూజలు నిర్వహించారు. శివ భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు సైతం పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ గుట్టల్లో రాచకొండ ముఖ్య పట్టణంగా చేసుకొని రేచర్లపద్మ నాయక రాజులు సుమారు 700 సంవత్సరాల క్రితం రాచకొండ రాజ్యాన్ని నిర్మించారు. ఆ సమయంలో రాచకొండలో అనేక దేవాలయాలను విగ్రహాలను కటాకాలను నిర్మించారు. రాచకొండ రాజులు కాకతీయ రాజుల వద్ద సామంత రాజులుగా ఉంటూ రాచకొండ రాజ్యాన్ని అత్యంత వైభవంగా ప్రజారంజకంగా పరిపాలన సాగించినట్లు చరిత్ర చెబుతున్నది. ఒక దశలో తెలంగాణ ప్రాంతం అంతటిని తమ ఆధీనంలోకి తెచ్చుకొని పరిపాలించినట్లుగా తెలుస్తుంది. కాకతీయ రాజ్యం అంతమైన తర్వాత రాచకొండ రాజులు స్వతంత్రంగా పరిపాలన సాగించారు. బహమనీ సుల్తానుల రాజ్య కాంక్షలు అనేక రాజ్యాలు అంతమైనట్లుగా రాచకొండ రాజ్యం అంతమయ్యింది. ఈ దాడులలో రాచకొండలోని అత్యంత విలువైన సంపదను దోచుకోవడమే కాక దేవాలయాలను విగ్రహాలను ధ్వంసం చేసినట్టు తెలుస్తుంది.

**నిత్య పూజలు అందుకుంటున్న భారీ శివలింగం**

రాచకొండ రాజ్యం అందమైన సమయంలో ఉన్న అనేక పరిణామాల నేపథ్యంలో శిథిలావస్థకు చేరాయి. రాజప్ప సమితి సభ్యుల చొరవతో వాటిలో లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని బాగు చేసి విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్య పూజలు చేస్తున్నారు. రాచకొండ రాజ్యాన్ని ధ్వంసం చేసిన సమయంలో భారీ శివలింగాన్ని బావిలో పడవేసి పూడ్చివేశారు. ఆ శివలింగాన్ని కొందరు భక్తులు మట్టిని తవ్వి భారీ శివలింగాన్ని వెలికి తీశారు. 13 ఏళ్ల క్రితం ఉజ్జిని యాదగిరిరావు మునుగోడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ భారీ శివలింగం బయటపడగా దానిని ప్రతిష్ఠింపజేసి పూజలు ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు వేలాదిమంది భక్తులు నిత్యం పూజలు చేస్తూ వస్తున్నారు. మరో పురాతన శివాలయంను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పునర్నిర్మాణం చేపట్టారు. కొంత భాగం నిర్మాణం చేసిన ఆయన ఓడిపోవడంతో ఆ శివాలయం పునర్నిర్మాణం ఆగిపోయింది. రాచకొండ లో ఉన్న సాక్షిగణపతులు, ఆంజనేయ స్వాములు, వీరభద్రుడు, సీతారామచంద్ర స్వామి, లక్ష్మీనరసింహస్వామి, ఆది మహావిష్ణు, కాల భైరవుల విగ్రహాలు దేవాలయాలు అనేకం పూజలు అందుకుంటున్నాయి. ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మార్చాలని, పురాతన దేవాలయాలను విగ్రహాలను కట్టడాలను కాపాడి మరింత పటిష్టంగా మార్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలుకు కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**–సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

**హుజూర్ నగర్, జనవరి 19 (ప్రజా జ్యోతి ):**



కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారక భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12000, రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని, వాటిని అమలు చేయకుండా సర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26 వ తేదీన రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలలో గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులకు వచ్చినటువంటి రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. చాలా గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని దానితో పేర్లు లేని లబ్ధిదారులు తీవ్ర ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పెంచుతామని చెప్పిన పింఛన్ ను వెంటనే పెంచాలన్నారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల సందర్భంగా జనవరి 25న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుండి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బివి రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ మండల పట్టణ కార్యదర్శి లు పాల్గొన్నారు.

# రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలి

### –కార్మిక,కర్షక ఐక్యత సదస్సులో తుమ్మల వీరారెడ్డి



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ఆరుగాలం కష్టపడుతున్న రైతుకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నందున కేంద్ర ప్రభుత్వం వెంటనే కనీసం మద్దతు ధర చట్టం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం సుందరయ్య భవన్ లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 1982జనవరి 19నకనీసమద్దతుధర చట్టం కోసం జరిగిన సాధారణ సమ్మె వ్యవసాయ కార్మికులను ఏకం చేసి సాధించిన విజయం ఆ పోరాటంలో అమరులైన అమరత్వాన్ని స్మరించుకుంటూ నాటి నుండి జనవరి 19న కార్మిక,కర్షకఐక్యతదినోత్సవంజరపాలని జాతీయ కమిటీల పిలుపుమేరకు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాటినుండి సిఐటియు రైతాంగ పోరాటాలకు సంఘీభావ నిధిగా ప్రతి సభ్యుడు ఒక రూపాయి చొప్పున జనవరి 19న అమరవీరుల గౌరవార్థం సంఘీభావ నిధి అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతాంగం చేస్తున్న పోరాటాలకు కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. నేడు బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేటు వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయా రంగంలోకి కార్పొరేట్ విధానాలను తీసుకువచ్చి రైతులను కూలీలుగా మార్చి పనులు లేక ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి దిగ జార్చాయని ఆరోపించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకాన్నితీసుకువస్తేనేడుబిజెపి ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగుకోడ్‌లుగావిభజించికార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని అన్నారు. రైతాంగానికి కనీస మద్దతుల చట్టం, ఉపాధి హామీ రక్షణ, కార్మికవ్యతిరేక నాలుగు లేబర్ కోడుల రద్దు కోసం రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లిసరోజ,జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి భూతం అరుణ,సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నలప రాజు సైదులు, అద్దంకి నరసింహ, బిమగాని గణేష్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, తెలకలపల్లి శ్రీను,గోలి నరసింహ,కట్ట అంజయ్య, పేర్ల సంజీవ, పందుల లింగయ్య, వడ్డే ధనమ్మ, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు అవకాశం కల్పించాలి

### మునుగోడు నియోజకవర్గ యాదవ్ సంఘం అధ్యక్షుడు బట్టు జగన్ యాదవ్



*నాంపల్లి, జనవరి, 19 (ప్రజా జ్యోతి ):*

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లలో యాదవులకు అవకాశం కల్పించాలని మునుగోడు నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు బట్టు జగన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక నక్క సునంద ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన యాదవ్ ల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా బట్టు జగన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నమ్మకానికి మారుపేరైన యాదవులు త్వరలో జరగబోయే జెడ్పిటిసి, ఎంపీపీ ,ఎంపీటీసీ,సర్పంచ్,వార్డ్ మెంబర్లుగా ఎన్నికలలో పోటీ చేసేందుకు సమాయత్తం కావాలన్నారు. యాదవ్ లు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. రాజకీయంగా ముందడుగు వేయనంత కాలం ఆర్థికంగా వెనుకబాటుకు లోనవుతూనే ఉంటామని తెలిపారు. రాజకీయంలో మొదటి అడుగు స్థానిక సంస్థల ఎన్నికలేనని, యాదవ్ లు ఉన్న ప్రతి గ్రామంలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపిటిసిలుగా జెడ్పిటిసిలుగా ఎంపీపీలుగా తప్పకుండా పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు గ్రామాలలో మెజారిటీ గా ఉన్న యాదవ్ లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిందగా యాదవ్ లకి ఎం ఎల్ సి లు, కార్పొరేషన్ చైర్మన్ లుగా స్థానిక సంస్థలలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్నికోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ్ సంగం అధ్యక్షుడు ముచ్చర్ల కొండలు యాదవ్, సుధాకర్, వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు పంగ రామ్మోహన్రావు,అబ్బనబోయిన కొండల్, మాజీ సర్పంచ్ లు అబ్బనబోయిన చందు, దండిగా నరసింహ,జిల్లెల సైదులు, గుండెబోయిన నారాయణ, దాసరి శ్రీను, వడ్లకొండ మల్లేష్, రమేష్, నేతల కొండలు,విద్యావంతుల వేదిక చాపల యాదయ్య, నూనె వెంకటయ్య, గుండెబోయిన సత్తయ్య యాదవులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేతి సంచుల పంపిణీ



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి ):*

పర్యావరణ పరిరక్షణ లో భాగంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ వాక్ 47వ వార్డులో 60ఫీట్ల రోడ్ లో నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా ప్రతి ఇంటికి సుధాకర్ పివిసి ఎం డి మీలా మహదేవ్ సహకారంతో ఇంటింటికీ చేతి సంచులు పంపిణీచేస్తూ స్టిక్కర్లు కరపత్రాల ద్వారా ప్రతి మనిషిని కలుస్తూ ఇంటి నుండి బయలుదేరేటప్పుడు చేతి సంచితితో బయలుదేరమని ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని ఇంకుడు గుంతలు తీసుకోవాలని మొక్కలు నాటాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముప్పారపు నరేందర్,తోట కిరణ్ కుమార్,బొలిశెట్టి మధు, ఉప్పల శ్రవణ్,ముప్పారపు నాగేశ్వరరావు,వందనపు శ్రీదేవి,డీఎస్పీ శర్మ,మిర్యాల వెంకటేశ్వర్లు, దేవరశెట్టి నాగరాజు,కర్నాటి నాగేశ్వరరావు,అనంతల సువర్ణ ,సోమా హేమమాలిని,మంచాల అరుణ,తోట అలేఖ్య,యామా రజిని,దారం శ్రీనివాస్,గెల్లి అంజన్ ప్రసాద్,మంచాల శ్యామ్,తల్లాడ రామచంద్రయ్య,కొక్కుల సంపత్,రావిరాల సురేందర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన దామోదర్



*నాగారం జనవరి 19 (ప్రజా జ్యోతి ):*

ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగారం మండలం ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న, పేరాల జ్యోతి కుటుంబాలకి ఒక్కోక్కరికి 50 కేజీల చొప్పున క్వింట బియ్యం తనవంతు సహకారం అందించిన టెక్నోడీడ్ ఐటి కంపని చైర్మన్ వంగూరి దామోదర్ ఈ కార్యక్రమాల్లో తిగుళ్ళ వెంకన్న, పేరాల అంజయ్య, బోడ పాండు,పేరాల లక్ష్మణ్,వంగూరి బాలరాజు,పేరాల గోపి,వంగూరి మహేష్, పేరాల యెల్లేష్,బోడ కళ్యాణ్, బోడ మహేష్, బోడ చరణ్,కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభతో క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలి - ఎమ్మెల్యే బిఎల్ఆర్



*మిర్యాలగూడ, జనవరి 19, (ప్రజాజ్యోతి ):*

క్రీడల్లో అత్యంత ప్రతిభ చూపుతూ క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ బాల బాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపాలన్నారు. క్రీడలతో మానసిక శారీరక వికాసం తో పాటు, క్రమశిక్షణ స్నేహ భావం పెంపొందుతుందని అన్నారు. ఈ పోటీలలో 45 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి కిష్టాపురం–బి టీమ్ గెలుచుకుంది వారికి బొడ్డు సైదులు నాగలక్ష్మి దంపతులు 20వేలు నగదు బహుమతి, షీల్డ్ లను అందజేశారు. రెండవ బహుమతి గూడూరు ఎస్ ఎస్ –29 టీమ్ కు 15 వేల నగదు బహుమతిని ఎలికంటి రవి నర్మదా దంపతులు అందజేశారు. మూడో బహుమతిని బొత్తల పాలెం జట్టుకు 10,116 లను కట్టెబోయిన రాము, శివ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్టెబోయిన రామలింగయ్య యాదవ్, బొడ్డు సాయి యాదవ్, పవన్ సంతోష్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించాలి


### చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్



*చివ్వేంల జనవరి 19(ప్రజా జ్యోతి ):*

చివ్వేంల మండల పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్ మాట్లాడుతూ నిరుపేదలైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని ఎన్నికల ముందు ప్రకటన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో కొంతమందికి రేషన్ కార్డులు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుంది కానీ ప్రతి గ్రామంలో నిరుపేదలైన ప్రజలకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు మరియు ప్రభుత్వ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.చైతన్య యువజన మండలి కార్యదర్శి కొలికపంగు వాసు మాట్లాడుతూ గ్రామ సభల్లో తీర్మానం చేసిన అర్హులైన అందరికీ ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా రేషన్ కార్డులను ఇవ్వాలి కొంతమందికి ఇచ్చి మళ్లీ కొత్త దరఖాస్తు చేసుకోమనడం అనేది సమయపాలన చేసి ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్,కార్యదర్శి కొలకపంగు వాసు,ఉప్పల మల్లయ్య,వీరబోయిన వెంకన్న,నల్లగొండ లింగయ్య, బన్నీ,సన్నీ,సిద్దు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా నరేందర్ రెడ్డి



*సంస్థాన్ నారాయణపురం, జనవరి 19, (ప్రజాజ్యోతి ):*

సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల గ్రామంలోని గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నూతన అధ్యక్షునిగా బూడిద నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాదులో ఆదివారం పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా బూడిద నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా పురుషోత్తం,సంయుక్త కార్యదర్శిగా విజయ రాజు,మోహన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేలు గురుకుల పాఠశాల విలువలను పెంచేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పూర్వ విద్యార్థులందరూ సంగం కార్యవర్గానికి సహకరించాలని కోరారు .

# నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు, సాగునీరు,త్రాగునీరు అందించడమే నా ధ్యేయం

## రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి

*మఠంపల్లి జనవరి 19 ప్రజా జ్యోతి*

హుజూర్నగర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెరువు నుండి చౌటపల్లి వరకు 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యా,వైద్యం,విద్యుత్తు,అన్ని విషయాలలో ముందుకు పోతున్నామని హుజూర్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఒకటవ స్థానాలలో నిలుపుతానని మంత్రి తెలియజేశారు.ఈ రోడ్డు వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా సింగిల్ రోడ్డు ఉండకూడదు అన్ని డబల్ రోడ్లుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, పథకాలకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని లబ్ధిదారుల పేర్లను జాబితాను జనవరి 21 నుంచి 24 తారీకు వరకు జరిగే గ్రామసభలలో ప్రదర్శిస్తారని జాబితాలో తమ పేర్లు లేనియెడల ఆందోళన చెందనవసరం లేదని గ్రామ సభలో దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలి పారు.రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో,ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు.గ్రామ సభలలో మీ అభిప్రాయాలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భూములేని కూలీలు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని కి వెళ్లిన వారె అర్హులని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు, మండల అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఉంటే ప్రజలు వారిని అడిగి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.జనవరి 26 నుండి 4 పథకాలు అమలు పరుస్తామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇల్లు లేని వారు గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకోవచ్చు అని తెలిపారు.గ్రామ సభలలో ప్రజాభిప్రాయాలు పరిగణములోకి తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్అండ్బి సీతారామయ్య, డీఈ,ఏఈ,ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ మంగ,ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



# సామాన్యులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించిన ఘనత సుదా బ్యాంకుదే

## రాష్ట్రంలోని కోఆపరేటివ్ బ్యాంకులకు ఆదర్శంగా సుధాబ్యాంకు సేవలు

## సుధా బ్యాంకు రజదోత్సవ వేడుకల్లో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

*సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి ):*

సూర్యాపేటలో ప్రముఖ పారిశ్రామిక వేత్త స్వర్గీయ మీలా సత్యనారాయణ ప్రారంభించిన సుధా కోఆపరేటివ్ బ్యాంకు రాష్ట్రంలో ఏడు బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకొని కో ఆపరేటివ్ బ్యాంకులకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్‌హాల్లో సుధా బ్యాంకు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన రజతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు.నాడు మీలా సత్యనారాయణ తన ప్రాంతానికి సేవ చేయాలనే మంచి ఆలోచనతో సుధా కోఆ పరేటివ్ బ్యాంకు ను ప్రారంభించారని అన్నారు.చిన్నచిన్న వ్యాపారులకు ప్రజలకు నేషనల్ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఎన్నో షరతులు పెడుతున్న రోజుల్లో సామాన్యులకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించిన ఘనత సుధా బ్యాంకుదే అన్నారు.రాష్ట్రంలో బ్రాంచీలు పెట్టి అభివృద్ధి చెందుతున్న సుధాబ్యాంకును మనమంతా కాపాడుకోవాలన్నారు.మీలా సత్యనారాయణ మరణించిన సమయంలో వ్యవస్థలు ఏమవుతాయో అని ఆందోళన పడ్డామని కానీ ఆయన కుమారుడు మీలా మహదేవ్ తండ్రికి తగ్గ తనయుడిగా సుధాకర్ పివిసి,సుధా బ్యాంకును దీటుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.సుధా బ్యాంకు సిల్వర్ జూబ్లీ కాకుండా గోల్డెన్,డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకోవాలని రైతులకు ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు.సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్,అన్నదాన మణి శర్మ,తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన గోపాలస్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, బోనగిరి భాస్కర్, మీలా సందీప్, కెక్కిరేణి చంద్రశేఖర్, పోను గోటి నిర్మల, ఏపూరి శ్రావణ్ కుమార్, సుజాత, గిల్లి అంజన్ ప్రసాద్ లతో పాటు బ్యాంకు అధికారులు, సిబ్బంది,ఖాతాదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





